RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -183 పేజీలు - 08 వెల - 04/- శనివారం 26 ఏప్రిల్ 2025

# యుద్ధ మేఘాలు

## భారత్ పాకిస్థాన్... ఎవరి బలం ఎంత?





**పహల్గామ్ దాడితో భారత్, పాక్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి**

**గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు**

**ఆయుధ సంపత్తిలో పాక్ పై భారత్ దే పైచేయి**



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి నిలిచింది. 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను, వారి మూలాలను నిర్మూలించేందుకు భారత్ సైనిక చర్యకు దిగే అవకాశాలు కూడా ఉన్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో... ప్రపంచ దేశాల సైనిక శక్తిని అంచనా వేసే గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదిక, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల మధ్య సైనిక సామర్థ్యంలో ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా వెల్లడించింది.

## పాక్ పౌరుల జాబితా పంపండి

- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు.

## కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

### - ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ,**ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి:



పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకు నే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖు స్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖు స్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నా రు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

### భద్రతా బలగాల అతి పెద్ద ఆపరేషన్...

## మావోయిస్టుల సంచలన లేఖ

- మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేశ్ పేరిట ప్రకటన విడుదల
- కర్రెగుట్టలో కొనసాగుతున్న కూంబింగ్ ఆపేయాలని విజ్ఞప్తి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు రావాలన్న రూపేశ్



2లో

### మోదీ, చంద్రబాబు నాయకత్వంలో

## మరింత అభివృద్ధి

**పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్**

**సొంత నియోజకవర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి**

**30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్**



పిఠాపురం ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి:

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



**శ్రీనగర్,**ఏప్రిల్, 25:( రిపబ్లిక్ న్యూస్) : పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవా దాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



2లో



## రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ....

### పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

2లో

- జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసన
- తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా వద్ద శాంతి ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ
- పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్ బండ్ పై ఇందిరా గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన
- ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఈ కార్యక్రమం

## సీఐడీ కస్టడీకి మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు

ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి:



బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీని వేధింపులకు గురిచేసిన కేసులో మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులును పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్న పీఎస్ఆర్ ను తమ కస్టడీకి అప్పగించాలంటూ సీఐడీ అధికారులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ పై కోర్టు సానుకూలంగా స్పందించింది. పీఎస్ఆర్ ను మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు కస్టడీకి అనుమతించింది.పీఎస్ఆర్ ను సీఐడీ అధికారులు మంగళవారం అరెస్ట్ చేసి బుధవారం ఉదయం విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టారు. నటి వేధింపుల కేసులో పీఎస్ఆర్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. పీఎస్ఆర్ ఆంజనేయులును రిమాండ్‌కు ఇవ్వాలని సీఐడీ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. ముంబై నటి వేధింపుల కేసులో సాక్ష్యాలు తారుమారు చేసేందుకు పీఎస్ఆర్ ప్రయత్నించారని కోర్టుకు తెలిపారు. నటి వేధింపుల వెనుక ప్రణాళిక అంతా పీఆర్ఎస్ దే అని విశాల్ గున్నీ వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు. విశాల్ గున్నీతోపాటు నాటి విజయవాడ సీపీ కాంతిరాణాను సీఎంఓకు పీఎస్ఆర్ పిలిపించారని ముంబై నటిపై తప్పుడు కేసు పెట్టి 42 రోజులు జైలులో ఉంచారని చెప్పారు. దీనిపై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో

# మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

**ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**మైనారిటీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన గత ప్రభుత్వం**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**



**అమరావతి** ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి: రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశపు భవనంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియకు సంబంధించి ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం( ఓబిఎంఎంఎస్ ) వెబ్ సైట్ ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు, దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రుల సారధ్యంలో రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. వేలాది మసీదులు, దర్గాలు, కబరస్థాన్లు, చర్చిలు తదితర మైనారిటీ ప్రాధాన్యత నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత తమదేనని పేర్కొన్నారు.గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా ఐదేళ్ల గత ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో మైనారిటీలను చిన్నచూపు చూసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము ఇచ్చిన హామీల మేరకు మైనారిటీల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా కార్యాచరణతో కూడిన చర్యలను చేపట్టడం జరిగిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం చెల్లింపులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసి వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినామని, మైనార్టీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప, వారి సంక్షేమం కోసం పైసా విదిల్చలేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాలను కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లో రూ. 169.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇన్దుకు దాదాపు సమానంగా రూ. 173.02 కోర్టు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మొత్తం రూ.342.52 కోట్లు అర్హులైన మైనారిటీల స్వయం ఉపాధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ మరియు ఉపాధి కోసం అదనంగా మరో రూ. 24 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అర్హులైన వారంతా ఆర్థిక అభివృద్ధి సాధన కోసం ఉపాధి రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

**ఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోండి**

**- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్**

మైనారిటీల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణ సౌకర్యాన్ని పొందేందుకు ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ఉపయోగించుకొని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ మే 25 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మండల స్థాయి, పురపాలక స్థాయి స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీలు ఎంపిక చేసిన తర్వాత సదరు బ్యాంకుల్లో లబ్ధిదారుడికి రెండు బ్యాంక్ ఖాతాలు, నాన్ ఆపరేటివ్ ఎస్ బి అకౌంటు, జీరో బ్యాలెన్స్ లోన్ అకౌంట్ తెరువపడతాయని అన్నారు. జిల్లాల వారీగా ఆయా జిల్లాల కలెక్టర్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన అనంతరం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్లు రుణాలు విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రుణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాక వాటికి జియో ట్యాగింగ్ కూడా చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏ ఒక్కరికి రుణం మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 20,833 మందికి స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నామని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ముస్తాక్ అహ్మద్ కోరారు.

# యుద్ధ మేఘాలు ....



(మొదటి పేజీ తరువాయి)

ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్స్లో భారత్ నాలుగో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ పన్నెండో స్థానంలో నిలిచింది. ఇరు దేశాల మధ్య మానవ వనరులు, వైమానిక, భూతల, నౌకాదళ బలాల్లో గణనీయమైన తేడాలు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

గ్లోబల్ ఫైర్పవర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం, భారత్ పవర్ ఇండెక్స్ స్కోరు 0.1184 కాగా, పాకిస్థాన్ స్కోరు 0.2513గా నమోదైంది. తక్కువ స్కోరు అధిక సైనిక సామర్థ్యాన్ని సూచిస్తుంది.

**మానవ వనరులు**

సైనిక సిబ్బంది విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. సుమారు 140 కోట్ల జనాభా కలిగిన భారత్లో 14,55,550 మంది క్రియాశీలక సైనికులు ఉండగా, 11,55,000 మంది రిజర్వ్ సిబ్బంది, 25,27,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. మరోవైపు, దాదాపు 25 కోట్ల జనాభా కలిగిన పాకిస్థాన్లో 6,54,000 మంది క్రియాశీలక సైనికులు, 5,50,000 మంది రిజర్వ్ సిబ్బంది, 5,00,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

**వైమానిక దళ బలాబలాలు**

వైమానిక శక్తిలోనూ భారత్ గణనీయమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. భారత్ వద్ద మొత్తం 2,229 విమానాలు ఉండగా, పాకిస్థాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి. కీలకమైన యుద్ధ విమానాల సంఖ్యలో భారత్ (513)... పాకిస్థాన్ (328) కంటే ముందుంది. అలాగే, భారత్ వద్ద 80 ఎటాక్ హెలికాప్టర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద 57 ఉన్నాయని నివేదిక తెలిపింది.

**భూతల సైనిక శక్తి**

భూతల దళాల సామర్థ్యాన్ని పరిశీలిస్తే, భారత్ వద్ద 4,201 యుద్ధ ట్యాంకులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఆర్మర్డ్ వాహనాల సంఖ్యలో భారత్ (1,48,594)... పాకిస్థాన్ (17,516) కన్నా చాలా ముందుంది. అయితే, మొబైల్ రాకెట్ వ్యవస్థల విషయంలో పాకిస్థాన్ (600)... భారత్ (264) కంటే ఎక్కువ సంఖ్యను కలిగి ఉన్నట్లు గణాంకాలు చూపుతున్నాయి.

**నౌకాదళ సామర్థ్యం**

నౌకాదళ బలం విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది. భారత్ వద్ద మొత్తం 293 నౌకాదళ ఆస్తులు (%ఘుంంవ్ం%) ఉండగా, పాకిస్థాన్ వద్ద 121 ఉన్నాయి. ముఖ్యంగా, భారత్ రెండు విమాన వాహక నౌకలను (%ూఅతీఎతీఘుట్ ఝుతీతీఅవతీం%) కలిగి ఉండగా, పాకిస్థాన్ వద్ద ఒక్కటి కూడా లేదు. జలాంతర్గాముల (%ూబఎఝుతీఅఅవం%) సంఖ్యలో భారత్ (18) పాకిస్థాన్ (8) కన్నా ముందుంది. అలాగే, భారత్ వద్ద 13 డిస్ట్రాయర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద అవి లేవని నివేదిక వెల్లడించింది.

**రక్షణ బడ్జెట్ వ్యత్యాసం**

రక్షణ రంగంపై చేసే ఖర్చులో ఇరు దేశాల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. భారత్ వార్షిక రక్షణ బడ్జెట్ సుమారు 75 బిలియన్ డాలర్లు కాగా, పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 7.64 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ గణాంకాలు సైనిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో వనరుల లభ్యతలో ఉన్న తేడాను సూచిస్తున్నాయి.

# విజయవాడలో జనసేన మానవహారం



**విజయవాడ**ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి: జమ్ముకశ్మీర్లో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు చంపడం అత్యంత దుర్మార్గమని ఏపీ పౌర సరఫరాలశాఖ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ- చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో విజయవాడలోని పాత బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన మానవహారంలో మాజీ మంత్రి సామినేని ఉదయభానుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు మూడు రోజుల పాటు- నిరసన కార్యక్రమాలు చేపట్టామని మనోహర్ చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు తామంతా అండగా ఉంటామన్నారు. ఎంతటి బాధ ఉన్నా ఇలాంటి ఘటనలు జరిగిన సమయంలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కావలిలో జనసేన నేత మధుసూదన రావు భౌతికకాయాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారని నాదెండ్ల పేర్కొన్నారు. జరిగిన దుర్ఘటన గురించి ఆయన భార్య చెబుతుంటే కన్నీరు ఆగలేదన్నారు. ఈ సమయంలో భారత పౌరులంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అండగా నిలవాలన్నారు. జనసేన పక్షాన కొవ్వొత్తుల ర్యాలీ, మౌన దీక్షలు, ఇవాళ మానవహారం నిర్వహించామని మనోహర్ వెల్లడించారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు, కుల, మతాలు చూడవద్దని, భారతీయులుగా మనవాళ్లకు అండగా నిలవాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు జనసేన పక్షాన కూడా సాయం చేసే ఆలోచనలో ఉన్నట్లు- తెలిపారు.

## నేడు శ్రీకాకుళంలో చంద్రబాబు పర్యటన

**శ్రీకాకుళం**ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి: శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో 'మత్స్యకారులకు చేయూత' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సముద్రంలో వేటకు విరామం సమయంలో మత్స్యకార కుటు-ంబాలకు ఆర్థిక సాయం కింద రూ. 20వేలు చొప్పున అందించనున్నారు. దీని ద్వారా 1,29,178 కుటు-ంబాలకు లబ్ధి చేకూరనుంది. ఈ మేరకు ప్రభుత్వం రూ.258 కోట్లు- ఖర్చు చేయనుంది. మధ్యాహ్నం 12.10 గంటలకు సీఎం చంద్రబాబు బుడగట్లపాలెంలోని అమ్మవారిని దర్శనం చేసుకుంటారు. అనంతరం మత్స్యకారులతో ముచ్చటిస్తారు. ఆ తర్వాత 1.50గంటలకు గ్రామంలో ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభకు చేరుకొని మత్స్యకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 500 మంది కూటమి కార్యకర్తలతో సమావేశమవుతారు.

# జగన్ హయాం కన్నా మిన్నగా అప్పులు: మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు

**అమరావతి**ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి:కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చారు.. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రచారం చేశారు.. కలెక్టర్ కార్యాలయాలు కూడా తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు.. ఇప్పుడు, చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు.. ప్రపంచ ఆర్థిక వేత్తలకు కూడా చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు.. చంద్రబాబును సీఎంని చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు.. జగన్ చేసిన అప్పులు కూడా తీరుస్తారని డబ్బాలు కొట్టారు.. ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు.. ఇప్పుడు తలకు మించిన అప్పులు చేస్తున్నారు అని పేర్ని నాని తెలిపారు. ఇక, కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేస్తున్నారని వైసీపీ నేత పేర్నినాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్ధతి ప్రకారం అప్పులు తీసుకుంటారు.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయటం లేదు.. బిల్డప్ బాబాయ్ చంద్రబాబు, చిన్న బిల్డప్ బాబాయ్ పవన్ కళ్యాణ్ ఎన్నో కథలు చెప్పారు.. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్తారు.. రాష్ట్రం అంటే అమరావతి మాత్రమే అన్నట్లు-గా లక్ష కోట్లు- ఖర్చు చేస్తున్నారు.. తగుదునమ్మా అన్నట్లు-గా మరో 44 వేల ఎకరాలు భూములు తీసుకుంటు-న్నారు.. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటు-న్నారు అని ప్రశ్నించారు. మోసపూరిత మాటలతో ఓట్లు- వేయించుకుని మీ సంపద పెంచుకుంటున్నారు.. ఇవాళ చూస్తే చంద్రబాబు ఆస్తులు పెరిగాయి.. స్పెషల్ ఫ్లైట్లో తిరుగుతున్నారు.. డిప్యూటీ- సీఎం విమానాలు, హెలిక్రాఫ్టర్లలో తిరుగుతున్నారంటూ పేర్నినాని మండిపడ్డారు. ఇక, జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు- అని మాజీ మంత్రి పేర్నినాని అన్నారు. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ- సీఎం ఆధ్వర్యంలో ఏర్పా-టైన ప్రభుత్వం సరాసరి అప్పులు 1.03 లక్షల కోట్లు- చేసింద న్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పు 40 వేల కోట్లు-.. జగన్ తెచ్చిన అప్పుల్లో 2.70 లక్షల కోట్లు- డీబీటీ-ల ద్వారా ప్రజలకు ఇచ్చారు.. జగన్ చేసిన అప్పులకు లెక్కుంది.. ఏడాది కూడా తిరక్కముందే 1.47 లక్షల కోట్లు అప్పులు చేసి ఏం చేశారు అని ప్రశ్నించారు. ఇక, చంద్రబాబు వాళ్ల అబ్బాయి లోకేష్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు.. హామీలు అడిగితే భయం వేస్తుంది అని చెబుతారు.. ఇప్పుడేమో చెవిలో చెప్పాలి అంటున్నారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ....

## పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

జమ్ముకశ్మీర్లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్లో శాంతి ర్యాలీ జరిగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రవాద చర్యలను ఖండించారు.ఈ శాంతి ప్రదర్శన పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమై ట్యాంక్బండ్పై ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతలు సమావేశమై చర్చించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో శాంతియుత నిరసనలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఇచ్చిన పిలుపులో భాగంగానే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. కాగా, ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు జాతీయ నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## భద్రతా బలగాల అతి పెద్ద ఆపరేషన్... మావోయిస్టుల సంచలన లేఖ

మావోయిస్టుల నుంచి సంచలన లేఖ విడుదలైంది. తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దులో కొనసాగుతున్న కూంబింగ్ను వెంటనే నిలిపివేయాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు బస్తర్ ఇన్ఛార్జ్ రూపేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఛత్తీస్గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. కర్రెగుట్ట, నాడ్పల్లి, పూజారి కాంకేర్ అటవీ ప్రాంతాల్లోని 'మావోయిస్టు బెటాలియన్ నెం.1' స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ కొనసాగుతోంది.ఈ స్థావరంలోనే మావోయిస్టు కేంద్ర కమిటీ నేతలు, కీలక కమాండర్లు ఉన్నట్టు భద్రత బలగాలు భావిస్తున్నాయి. దాదాపు 10 వేల మంది సుశిక్షితులైన కమాండోలు ఈ స్థావరం దిశగా దూసుకుపోతున్నారు. మావోయిస్టులను ఏరిపారేసే కార్యాచరణలో చరిత్రలోనే ఇది అతి పెద్ద ఆపరేషన్ అని కేంద్రం చెబుతోంది.

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

**బెంగళూరు,**ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి: ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదా బాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు- భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్గా సేవలు అందించారు. జెఎన్యూ ఛాన్సలర్గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్కు అడుగులు పడ్డాయి. జేఎన్యూ ఛాన్సలర్గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్కు డైరెక్టర్గా పనిచేశారు.

# జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికకు నివేదికలు ఇవ్వండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 25:** ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక – నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.గత సమావేశంలో ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఎప్పటికపుడు సంబంధిత అధికారులు అందజేయాలన్నారు. బదిలీ అయిన అధికారులు, ఫోన్ నెంబర్లు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో 2007, 2009 సంవత్సరాలలో చామకలువకు వరదలు సంభవించి నంద్యాల పట్టణం సాధారణ స్థితికి రావడం 15–20 రోజుల సమయం పట్టిందని, ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ప్రకృతి వైపరీత్యాలు వస్తే వాటిని నివారణకు పకడ్బందీ చర్యల నివారణకు నివేదికలు ఇవ్వాలన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాల వల్ల చేతికొచ్చిన పంటకు నష్టం వాటిల్లడం, కుందేరు, బుగ్గవంక, పాలేరు, గాలేరు, మద్దిలేరు, సప్పిటి వాగులు కుందునదిలో కలవడం తదితర అంశాలపై దృష్టి సారించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 21 వాగులు 54 గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయని వాటి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, కెసి కెనాల్ తదితర సాగునీటి కాలువలపై సరైన ట్రాక్ ఏర్పాటుతో పాటు వాగుల బండ్ పటిష్టతపై ఇరిగేషన్ అధికారులు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులలోని మెకానికల్ గేట్స్ ఎప్పటికపుడు తనిఖీ చేయాలన్నారు. రహదారులకు మధ్యలో ఉన్న వాగులపై ఆర్ అండ్ బి సంబంధించి 57, పంచాయతీరాజ్ సంబంధించి 30 కాజ్ వే లు వున్నాయని వాటిని పరిశీలించి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 80 ఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికపుడు తనిఖీ చేసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ కు సంబంధించి బండ్ ప్లాంటేషన్ పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి 130ఎంఐ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని సదరు ఎంఐ ట్యాంకులకు ఉపాధి హామీ క్రింద వాటిని బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సంగమేశ్వరం నుండి తెలంగాణ వైపు బోట్ల ద్వారా ప్రజా రవాణా జరుగుతుందని వాటికి సంబంధిత శాఖల నుండి అనుమతి ఉండేలా చూడాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి నిర్మిస్తున్న నీటి తొట్లను నాణ్యతతో నిర్మించాలని అందులో నిత్యం పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా గోగ్రాసము అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

విద్యుత్ కు సంబంధించి హెవీ గేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించి చిన్న నీటి సమస్య కూడా తలెత్తకుండా సరైనా సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్డీఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకులు కూడా ఎప్పటికపుడు పూర్తి స్థాయిలో నింపుకుంటూ, క్లీనింగ్ కూడా తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిడిఎఫ్ కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ వారిచే డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీ చేసి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో విపత్తు నిర్వహణ ప్రణాళిక తయారీకి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబందించిన అధికారులను సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో చర్చించిన అంశాలు మండల స్థాయిలో తెలిసేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిలు, డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,203 మట్టి ఇళ్లు ఉన్నాయని వర్షాల వల్ల కూలిపోయే ప్రమాదం ఉంటుందని అందులో ఎక్కువ శాతం బనగానపల్లెలో 6 వేల వరకు మట్టి ఇళ్లు ఉన్నాయని, అందులో ఉన్న వారికి అర్హత మేరకు ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు చేపట్టండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 25:** చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలల పరిరక్షణ) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డీఓలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలల గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 519 చిత్తడి నేలలను గుర్తించి వాటిని గ్రౌండ్ ట్రూతింగ్ కూడా చేయడం జరిగిందని, ఇందులో 10 అటవీ శాఖ పరిధిలో, ఇతర ప్రాంతాలలో ఉన్న 509 చిత్తడి నేలలను సంబంధిత శాఖల అధికారులు సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న చిత్తడి భూములను గుర్తించి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి సూచించిన ప్రొఫార్మాలో వివరాలు నింపి పంపాలని ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు.

# టూరిస్టులపై దాడి చేయడం పిరికిపంద చర్య.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:** భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోని తెహల్గాం ప్రాంతంలో టూరిస్టులపై టెర్రరిస్టులు జరిపిన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా శ్రీశైల నియోజకవర్గం మహానందిలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేయడం జరిగింది. మరియు వారి కుటుంబాలకు ఆత్మ చేకూరాలని ఇది ఒక పెరికి పందల చర్య ఈ చర్య పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చర్యగా భావిస్తున్నాం. ప్రపంచంలో శాంతిని కోరుకునే ప్రతి దేశం ఈ చర్యను తీవ్రంగా పరిగణించాలి ఖండించాలి. నిరాదీయులైన ఎలాంటి సంబంధం లేని పర్యాటకులపై ఈ దాడి చేయడం బహుశా వారి ముఖ్య ఉద్దేశం ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్లో టూరిజం పెరిగింది. ఈ నమ్మకాన్ని ప్రజలకు కల్పించడానికి ప్రభుత్వానికి చాలా సంవత్సరాలు పట్టింది. తీవ్రవాదులు లక్ష్యం పర్యాటకుల్లో ఒక భయాన్ని కలిగించి జమ్మూ కాశ్మీర్ టూరిజం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి అక్కడి ప్రజల జీవన స్థితిగతులను దెబ్బతీయాలని ఉద్దేశంతో ఈ చర్య చేసినట్టు తెలుస్తుంది. ఈ చర్య ద్వారా కాశ్మీరు ఇంకా సమస్య ఆత్మకమైనటువంటి ప్రదేశం అని ఒక సందేశాన్ని ప్రపంచానికి తెలియజేయాలని చేయడం జరిగింది 370 ఆర్టికల్ రద్దు తర్వాత ప్రశాంత వాతావరణము ఉండడంతో ఇక్కడ పర్యాటకంగా చాలా పెట్టుబడులు రావడం ప్రజలు కూడా ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ ఎత్తున ఓటింగ్కు పాల్గొనడం ఇవన్నీ సహించలేక తమ అస్తిత్వమే ప్రశ్నార్థకం అని భావించి ఇలాంటి చర్యలు గావిస్తున్నారు. కావున ప్రపంచమంతా కూడా ఈ చర్యలను ఖండించాలని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహానంది మండల అధ్యక్షుడు కిరణ్ గౌడ్ సిరివెళ్ల రాము బాలవర్ధి రాజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు బలముని ఆర్ఎస్ఎస్ నాయకులు రాము హిందూ పరిరక్షణ సమితి వేదిక. నాయకులు విశ్వహిందూ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:** నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని గాంధీ చౌక్ లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేనుశారం మూడవరోజు కాశ్మీర్లోని పహల్గం లో ఉగ్రవాద దాడిలో హత్యకు గురైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతిగా నంద్యాల టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడతల సుధాకర్, సుధా మోహన్ రెడ్డి, రాష్ట్ర రామ్ చరణ్ యువత అధ్యక్షులు పబ్బతి రవి మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతికి జనసేన అధినేత మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించాడని, మొదటిరోజు జనసేన పార్టీ జెండా అవనతం చేసి, శాంతి ర్యాలీలో పాల్గొన్నామని, రెండవ రోజు మౌన దీక్ష చేశామని, మూడవ రోజైన నేడు స్థానిక నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో జనసేన నాయకుల, కార్యకర్తల సమక్షంలో మానవహారం ఏర్పాటు చేశామని తెలిపారు. ఉగ్రవాదుల చర్య పిరికి పందల చర్య అంటూ విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా సంఘ జయంతి , జనసేన నాయకులు రెడ్ రోజు కృష్ణ, శ్రావణ్, సురేష్, సాయి, ఠాగూర్, శంకర్ ,జనార్ధన్ ,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు

# ఎన్.ఎండి.ఫిరోజ్ అభినందన సన్మానం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల అకాడమీ విద్యా సంస్థలో పదవ తరగతిలో అత్యధిక మార్కులతో విజయం సాధించిన విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. 2025 పదవ తరగతి ఫలితాలలో షేక్. ఇష్రత్ 599/600 మార్కులు సాధించి ఆంధ్ర రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నంద్యాల జిల్లాకే పేరు తెచ్చిన విద్యార్థినిని ఆమె తల్లిదండ్రులను మరియు బాల అకాడమీ విద్యాసంస్థలు 592/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన షేక్. అఫియాను,ఆమె తల్లిదండ్రులను,588/600 ద్వితీయ స్థానం లో నిలిచిన మధునాని ని, వీరితో పాటుగా 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను బాల అకాడమీ విద్యార్థులను వారి తల్లిదండ్రుల ను వేదిక మీద కు ఆహ్వానించి నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ఎం.డి ఫిరోజ్ మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంజెఎఫ్. లయన్. ఎం.జి.వి.రవీంద్రనాథ్( జిల్లా ప్రెసిడెంట్ ఏపిపి ఎస్ఏ) బాల అకాడమీ వ్యవస్థాపకులు ఎం. సి కొండయ్య, ఆయన సతీమణి ప్రభావతమ్మ, ప్రిన్సిపల్ మాధవీలత, దండె.దస్తగిరి (రీజినల్ ప్రెసిడెంట్ ఏపి.పి.ఎస్. ఏ) పడకండ్ల. సుబ్రహ్మణ్యం, ఎన్.ఎస్.ఎండి. ఆరిఫ్, పల్లె.



వెంకట సుబ్బయ్య ఈ సభలో పాల్గొని అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పదవ తరగతిలో రికార్డు మార్కులతో చరిత్ర సృష్టించిన విద్యార్థిని రాష్ట్రంలో నంద్యాల జిల్లాకు మంచి పేరు సంపాదించారని ఈరోజుల్లో ఆడపిల్లలే అత్యధిక మార్కులతో విజేతలుగా నిలుస్తున్నారని వారిని మరింత ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని , ధనంతో సాధించలేనివి ఎన్నో చదువుతో సాధించవచ్చు అని, చదువు మనకు జీవితాంతం అన్ని సమయాల్లోనూ ఏ ప్రదేశంలోనైనా మనకు ధైర్యాన్ని ఇస్తుందని అలాగే ఆయన బాల్య విద్యాభ్యాసం బాల అకాడమీ పాఠశాలలో పూర్తిచేసారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయానికి కారణం పాఠశాల యాజమాన్యం పాటించిన ప్రణాళిక మరియు ఎక్కువ మొత్తంలో పరీక్షలు నిర్వహించడం ప్రతి విద్యార్థి పై కనబరిచిన శ్రద్ధ ఉపాధ్యాయులు చూపించిన అంకితభావం వారికి ఎంతో ఎంతో మేలు ను చేకూర్చాయని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ బాల అకాడమీ పాఠశాల నంద్యాలలోనే 50 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందిస్తూ ఎదుగులేని విద్యాసంస్థగా నిలిచిందని సామాన్య ప్రతిభ కలిగిన విద్యార్థులను కూడా ఊహించని విధంగా ఎక్కువ మార్కులు వచ్చేలాగా కృషి చేస్తున్నారని ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సభలో ప్రిన్సిపల్ మేడం మాధవీలత మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణం పాఠశాల అవలంబించిన ప్రత్యేక ప్రణాళిక, విద్యార్థుల స్థాయిని నిర్ణయించి వారికి అనుగుణంగా పాఠాలు నేర్పించి పరీక్షలు పెట్టడం ఇవన్నీ కూడా మా ఘనవిజయానికి కారణమని, ఇందుకు యాజమాన్యానికి పూర్తిగా సహాయం అందించిన ఉపాధ్యాయులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025 సంవత్సరం లో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ ఉత్తమ ప్రతిభా అవార్డు అందుకున్న ఎంజెఫ్.లయన్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ గారిని ఏపిపిఎస్ఏ సభ్యులు మరియు పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానిం చడం జరిగింది.

## 25 సంవత్సరాల తర్వాత

# పూర్వ విద్యార్థులు కలయిక.

**-వేదిక కనకయ్య కొట్టాల జిల్లా పరిషత్ హైస్కూల్.**

**-1999 - 2000 సంవత్సరం చెందిన పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు.**

**-అలనాటి జ్ఞాపకాలను గుర్తించుకుంటూ ఈ ఆత్మీయ సమ్మేళనం.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:** 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థిలు విద్యార్థినిల ఆత్మీయ సమావేశం ఏర్పాటు జరిగినది వేదిక జిల్లా పరిషత్ హై స్కూల్ కనకయ్య కొట్టాల అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 1999 – 2000 విద్యా సంవత్సరానికి చెందినటువంటి పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో జడ్పీహెచ్ఎస్ కనకయ్య కొట్టాల పాఠశాల యందు ఆత్మీయ సమ్మేళన నిర్వహించుకోవడం జరిగినది. ఇందుకు పూర్వ విద్యార్థులు ఆనాడు బోధించినటువంటి ఉపాధ్యాయులు కూడా హాజరు కావడం జరిగింది. విద్యార్థులు అందరూ కలిసి వాళ్ళ గురువులను గౌరవించుకుంటూ సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అందరు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్స్ గా రవికుమార్. భాస్కర్. పరమేశ్వరుడు. వెంకటరత్నం. రాము. పాల్గొని కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించినందుకు వాళ్లకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో అందరూ కలిసిపోవడం జరిగినదిఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో అందరూ సరదాగా గడపడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎస్టీ నకిలీ సర్టిఫికెట్ల వ్యవస్థను అరికట్టాలి.

## -ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న నకిలీ కుల ధ్రువీకరణ పత్రాల వ్యవస్థను అరికట్టాలని, ఎంతోమంది ఆయా శాఖలో పెద్ద హోదాలో ఉంటూ చలామణి అవుతున్న వారిపై ప్రత్యేక కమిషన్ వేసి చట్టపరమైన చర్యలు తీసుకొని నిజమైన గిరిజనులకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాజు నాయక్ మాట్లాడుతూరాష్ట్రంలోని నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలను సృష్టించి ఆయా శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా చేరి చలామణి అవుతున్న నకిలీ ఉద్యోగులను గుర్తించి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే చాలాసార్లు జిల్లా కలెక్టర్లకు, మంత్రులకు ఎస్టీ కమిషన్ చైర్మన్కు, వినతి పత్రం అందజేశామని గుర్తు చేశారు. నకిలీ సర్టిఫికెట్లతో వారు ఉద్యోగం పొందడం వల్ల నిజమైన గిరిజనులకు అన్యాయం జరుగుతోందని అన్నారు. ఆయా ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న నకిలీ వ్యక్తులను గుర్తించాలన్నారు. రాష్ట్రంలోనే ఉన్న మైదాన, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు లేక రోడ్డున పడి వారు అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేసి గిరిజనులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. అభివృద్ధికి నోచుకోక, ఉద్యోగాలు లేక, ఉపాధి లేక, ఇతర దీర్ఘకాల సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించి నకిలీ ఎస్టి ఉద్యోగులను గుర్తించి వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరుచున్నామన్నారు.

# హజరత్ సయ్యద్ గఫార్ వలి సాహేబ్ దర్గాను సందర్శించిన ఎండి ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:**
నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్ స్టాండ్ వద్ద గల ప్రముఖ దర్గాలో ఉరుసు సందర్భంగా తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ భక్తిశ్రద్ధలతో దర్గాను సందర్శించి, చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా భక్తుల కొరకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, దర్గా నిర్వాహకులు షేక్ జియా, మహబూబ్ భాష, టీడీపీ నాయకులు బుగ్గారాముడు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దారి చూపాలి.




**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 25:** పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో రైతుల పొలాలకు పోయే దారిని ఆక్రమించుకున్న సోలార్ కంపెనీ రైతులకు దారి చూపాలనిపాణ్యం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ లో జరిగిన పబ్లిక్ గ్రీవెల్స్ లోపాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే కి పాణ్యం మండల తాసిల్దార్ కి పాణ్యం సిఐ కి. వినతిపత్రం ఇవ్వడం జరిగింది రైతులకు దారి చూపకుంటే రైతులను కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె .భాస్కర్ రైతు సంఘం జిల్లా నాయకులు ప్రసాదు. పిన్నాపురం రైతులు పాల్గొన్నారు.

# ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధి లో కీలక పాత్ర పోషించిన ఎన్ఎండి ఫిరోజ్ కు సన్మానం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:**
నంద్యాల నియోజకవర్గంలోని భీమవరం గ్రామంలో ముస్లింల స్మశాన వాటిక అభివృద్ధి మరియు ప్రహరీ గోడ నిర్మాణం కోసం రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ నుండి రూ. 66 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరులో కీలకపాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని గ్రామ ముస్లిం మత పెద్దలు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. భీమవరం గ్రామ ముస్లిం ముతవల్లి అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ భీమవరం గ్రామంలో శాశ్వత ముస్లిం స్మశాన వాటిక లేకపోవడంతో, ఎవరైనా మృతిచెందితే ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులు పడేవరన్నారు.ఈ విషయాన్ని ఎన్ఎండి ఫిరోజ్ కి తెలియజేయగానే, వారు వెంటనే స్పందించి, ఎన్నో ఆవాంతరాలను అధిగమిస్తూ ప్రభుత్వం తరుపున ఒక ఎకరా 60 సెంట్ల విలువైన భూమిని కేటాయించడంలో కీలకపాత్ర పోషించారు. అంతేకాక, ముస్లిం స్మశాన కమిటీకి ప్రభుత్వ గుర్తింపు వచ్చేలా విశేషంగా కృషి చేశారన్నారు. నేడు ఆయన చొరవతోనే ముస్లింల స్మశాన వాటిక అభివృద్ధి మరియు ప్రహరీ గోడను నిర్మించేందుకు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచనలతో 66లక్షలు మంజూరయ్యాయి కావున ముస్లిం సమాజం ఎప్పటికి ఎన్ఎండి ఫరూక్ గారికి వారి కుటుంబసభ్యులకు రుణపడి ఉన్నామాని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ భీమవరం ముస్లిం సోదరుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వంచే ఈ స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు.నేడు ఆ స్థలంలో స్మశాన వాటిక అభివృద్ధి మరియు ప్రహరీ గోడ నిర్మించేందుకు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చే రూ. 66 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ నిధులతో గ్రామ ముస్లిం సోదరుల స్మశాన వాటిక సమస్య శాశ్వతంగా పరిష్కరించబడిందన్నారు. అదే విధంగా భీమవరం గ్రామ అభివృద్ధికి రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు తాను కూడ స్వయంగా కట్టుబడి ఉన్నామన్నారు.భీమవరం గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చిన నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారికీ ఎన్ఎండి ఫిరోజ్ హామీనిచ్చారు.
ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ ముస్లిం మత పెద్దలు, స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని ఖండిద్దాం – అమరులకు శ్రద్ధాంజలి ఘటిద్దాం.

## -నంద్యాలలో ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ.











**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:**
జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గామ్ వద్ద జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు నివాళులు అర్పించేందుకు నంద్యాలలో ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించబడింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం నుండి శ్రీనివాస్ సెంటర్ మీదుగా గాంధీచౌక్ వరకు ఈ భారీ నిరసన ర్యాలీ జరిగింది. నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, డాక్టర్లు, అడ్వకేట్లు, వ్యాపారవేత్తలు, నంద్యాల జిల్లా ఇమాముల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, పౌరసమాజం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈ దాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం, మరెంతోమంది గాయపడటం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ దాడి దేశంపై జరిగిన దాడిగా చూస్తున్నామని భారతీయుల మనోధైర్యాన్ని శత్రు బుల్లెట్లు ఎప్పటికీ ఆపలేవన్నారు. ఉగ్రవాదాన్ని తక్షణమే తుడిచిపెట్టేలా భారతీయులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. అదే విధంగా నంద్యాలలో ఒక్క పిలుపుతో నంద్యాలలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు డాక్టర్లు, అడ్వొకెట్లు, వ్యాపారస్తులు, నంద్యాల ప్రజలు అన్ని వర్గాల వారు ఐకమత్యంగా పాల్గొని తమ దేశభక్తిని చాటారని ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ ప్రశంసించారు.

# మాణిక్యమ్మసెల చెంచు గిరిజనుల గుడిసెల కు టార్పాలిన్ పట్టాలు పంపిణీ






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 25:**

నల్లమల అడవుల్లో నివాసం ఉండే చెంచు గిరిజనులకు నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీమతి రాజకుమారి గణియ వారి ఆదేశాల మేరకు శ్రీశైలంలోని చెంచుగూడెం మాణిక్యమ్మ సెల వద్ద నివాసం ఉండే చెంచులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీశైలం ఐటీడీఏ శ్రీ కే వెంకట శివ ప్రసాద్, కె వి శ్రీనివాసులు తాసిల్దార్ శ్రీశైలం, రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల వారి చేతుల మీదుగా ఈరోజు 25 ఏప్రిల్ 2025వ తేదీన 30 చెంచు గిరిజనుల (అడవిబిడ్డలు) కుటుంబాలకు శ్రీశైలం సబ్ బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య ఆధ్వర్యంలో పంచడం జరిగింది.
చెంచులు నివాసం ఉండేది అడవి ప్రాంతం కావున వర్షాలకు ఎండలకు ఇబ్బంది లేని విధంగా టార్పాలిన్ పట్టాలను చెంచు గుడిసెలపై కప్పి చెంచు గిరిజనులకు తగు సూచనలు చేయడం జరిగింది.
ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ శ్రీశైలం వారు మాట్లాడుతూ చెంచులు అందరు కూడా ప్రభుత్వం అందించే వాటిని, అలాగే రెడ్ క్రాస్ సొసైటీ వంటి సేవా సంస్థలు అందించే ఉపకరణాలను అన్నిటిని కూడా జాగ్రత్తగా, ఐకృతా గా వాడుకోవాలని మంచిగా వాడుకుంటే భవిష్యత్తులో సేవా సంస్థల నుంచి మరిన్ని అవకాశాలు వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించగలమని చెంచుల పిల్లలను స్కూల్ చేర్పిస్తే వారికి కావలసిన వస్తువులు వసతులు అన్నీ కూడా ఏర్పాటు చేస్తామని చదువుకుంటేనే అభివృద్ధి చెందుతారని తెలియజేశారు.
అలాగే ఎమ్మార్వో మాట్లాడుతూ ఐటిడిఎ పిఓ మరియు రెడ్ క్రాస్ సొసైటీ వంటి సేవా సంఘాలు చెంచుల అభివృద్ధికి వారి జీవన శైలి మెరుగు పరచడం కోసం ఎన్నో వేల రూపాయలు ఖర్చు చేసి వారి అభివృద్ధికి పాటు పడుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేశారు.
నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు అందిస్తున్నవాటిని సద్వినియోగంగా వినియోగించుకుంటే భవిష్యత్ లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని చెంచుల అభివృద్ధికి రెడ్ క్రాస్ సొసైటీ తరుపున భవిష్యత్ కార్యక్రమాలు చేపడతామని, శ్రీశైలం లో శివరాత్రి,ఉగాది పర్వదినాలలో స్థానిక రెడ్ క్రాస్ సభ్యులు ఎంతో సేవలు చేశారని స్థానిక రెడ్ క్రాస్ కు అధికారులు సహకరిస్తే జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర కమిటీ సహకారంతో అడవి బిడ్డలకు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్ట్ , స్థానిక తాసిల్దార్ శ్రీ కెవి శ్రీనివాసులు, నంద్యాల జిల్లా అట్రాస్ చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల, శ్రీశైలం బ్రాంచ్ చైర్మన్ అలాగే శ్రీశైలం బ్రాంచ్ సభ్యులు శ్రీ ఎస్ భాస్కర్, స్ వి స్ మల్లికార్జున, అధ్యాపకుల పి. రవికుమార్, సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

# భక్తి హృదయాన్ని పవిత్రంగా మార్చుతుంది.

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.






**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఏప్రిల్ 25:**
భగవత్కథా శ్రవణమునందు ఎవరి నేత్రాలు చెమ్మగిల్లుతాయో వారే ఉత్తమ భక్తులని, నిర్మలమైన భక్తి మనసును శుద్ధిపరచి, పవిత్రంగా మార్చుతుందని, అటువంటి నిర్మలమైన భక్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి అని, అప్పుడే దేశంతో పాటు ప్రపంచం స్వర్గధామం అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత మూడు రోజులు వీరం నాగేశ్వరరెడ్డి, తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పసుపులేటి నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.పార్వతి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, స్కాలర్స్ పాఠశాల అధ్యక్షులు కాళ్ళూరి శివప్రసాద్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు అదనపు భారం పడకుండా చర్యలు తీసుకోండి.

**-జేసిని కోరిన ఎపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి.-అన్ లోడింగ్ జాప్యంతో రైతన్నలకు ఇబ్బందులు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 25:**
కర్నూల్, నంద్యాల ఉమ్మడి జిల్లాలోని జొన్న రైతులపై అదనపు భారం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఏపి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ను కోరారు. శుక్రవారం నంద్యాల జిల్లా జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జొన్న సాగుచేస్తున్న రైతులతో కలిసి, ప్రస్తుతం జొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జేసికి తులసి రెడ్డి వివరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జొన్న రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దేశంలో ఎక్కడ లేనివిధంగా భారీగా గిట్టుబాటు ధర కల్పించిందన్నారు.దీంతో.. రైతన్నలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, జొన్న రైతులు తాము సాగుచేసిన పంటలను గోదాముల్లో నిల్వ చేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని తులసిరెడ్డి జేసి దృష్టికి



తీసుకోవచ్చారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ వద్దకు గోస్పాడు, గడివేముల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు తదితర ప్రాంతాల రైతులు జొన్న బస్తాలను గోదాముల వద్దకు తీసుకోవస్తున్నారని. కాని గోదాముల వద్ద అన్లోడింగ్ చెయ్యడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని, దీంతో రైతులు తాము తీసుకోవచిన లారిలకు, ట్రాక్టర్స్ లకు అదనపు బాడుగలు చెల్లించాల్సి వస్తుందని, ఇది రైతులు భారంగా మారిందన్నారు. జొన్న రైతన్నలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను పరిష్కరించాలని తులసి రెడ్డి జేసిని కోరారు. రైతన్నల సమస్య పరిష్కరం కోసం తక్షణం గోదాముల్లో హమాలిల సంఖ్యను పెంచాలని సూచించారు. అవసరం అయితే, మార్క్ ఫెడ్.. సహకార సంఘాల అధ్వర్యంలో ఉన్న గోదాములను వినియోగించుకోవాలని తులసి రెడ్డి జేసికి కోరారు. ఇప్పటికే పంటల సాగుకోసం జొన్న రైతులు అప్పులు చేశారని తులసి రెడ్డి గుర్తు చేశారు. తక్షణం గోదాముల్లో అన్ లోడింగ్ త్వరగా అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫలితంగా రైతన్నలకు మేలు జరుగడమే కాకుండా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఏపి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి చేసిన సూచనల పట్ల జేసి విష్ణు చరణ్ సానుకూలంగా స్పందించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని తులసి రెడ్డికి, జేసి హామీ ఇచ్చారు.

## ప్రతి శుక్రవారం నిర్వహించే స్టాఫ్ పెరేడ్

# ఒత్తిడిని నివారించేందుకు కార్యక్రమం.

**ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా ఏప్రిల్ 25:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు గారి సూచనలతో ప్రతి శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో స్టాఫ్ పెరేడ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నేడు జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో పని ఒత్తిడిని తగ్గించేందుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సింధుజ గారు ఒత్తిడిని తగ్గించేందుకు పోలీస్ సిబ్బందికి కొన్ని మెలకువలు తెలియజేయడం జరిగింది.

పోలీసు సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించుకోవడం చాలా అవసరం ఎందుకంటే పోలీస్ డిపార్ట్మెంట్ ఎక్కువగా అధిక పని భారం ప్రమాదకర పరిస్థితులలో విధులు నిర్వహించడం మరియు సామాజిక ఒత్తిళ్లకు గురవడం వంటివి జరుగుతూ ఉంటాయి కావున ఈ ఒత్తిడి శారీరక మరియు మానసిక ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది.

ఈ ఒత్తిడిని తగ్గించేందుకు వ్యాయామం యోగా



ఇతర శారీరక శ్రమలు ధ్యానం మొదలగు వాటిని చేయడం ద్వారా కొంతవరకు ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. ఒత్తిడి కారణంగా చెడు అలవాట్లకు లోనైతే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఒత్తిడిని దూరం చేసేందుకు ఆల్కహాల్ తీసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలి. ఆల్కహాల్ తీసుకోవడం ద్వారా శరీరంలో లివర్ చెడిపోవడమే కాకుండా ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది తద్వారా మానసిక ప్రశాంతతను కోల్పోవడం జరుగుతుంది. ఎవరైనా ఆల్కహాల్కు అడిక్ట్ అయి శారీరక మానసికంగా ఇబ్బందులు పడుతున్న అటువంటి వారికి శాంతిరాం హాస్పిటల్ నందు రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వహించడం జరుగుతుంది. తద్వారా ఉపశమనాన్ని పొందవచ్చు అని అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలియజేశారు.

**పోలీస్ సిబ్బందిలో ఒత్తిడిని ఎదుర్కొనేందుకు కొన్ని మార్గాలు తెలియజేయడం జరిగింది.**

1 ధ్యానం మరియు యోగా వాటిని అలవర్చుకోవాలి.
2. ప్రతిరోజు వ్యాయామానికి తప్పనిసరిగా సమయం కేటాయించి వ్యాయామం చేయడం మంచిది.
3. తగినంత విశ్రాంతి తీసుకోవడం (నిద్ర)మీకు ఇష్టమైన కార్యకలాపాలకు సమయం కేటాయించడం వంటివి చేయడం వలన ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.
4. ఒత్తిడికి గురైన వారు ఒంటరిగా కాకుండా బంధువులతో స్నేహితులతో కుటుంబ సభ్యులతో సమయం కేటాయించడం మంచిది.
5. ఆందోళన నిరాశ, నిస్పృహలను దరిచేరకుండా చూసుకోవాలి .

# ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

**అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు ఉగ్రవాద చర్యలను తుదముట్టించాలన్న హోంమంత్రి**

విశాఖపట్టణం,ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి: పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి చంద్రమౌళి అంతిమయాత్రలో హోంమంత్రి అనిత, మంత్రి సత్యకుమార్, కూటమి నేతలు పాల్గొని నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యను పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు కాగా, ఒకరు నేపాల్‌కి చెందిన వ్యక్తి. ఈ దాడిలో 25 మంది భారతీయులలో ఇద్దరు తెలుగు వ్యక్తులు కూడా ఉన్నారు. నెల్లూరులోని



కావలికి చెందిన మధుసూదన్ రావు, విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబం ఈ ఘటనను తలచుకుని తీవ్రంగా విలపించింది. మంత్రి వారిని ఓదార్చి, ప్రభుత్వం వారి పక్షాన నిలుస్తుందని ధైర్యం చెప్పారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ... ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఇది అని, టెర్రరిజానికి మతం లేదన్నారు. కానీ.. పహల్గామ్ ఘటనలో మాత్రం హిందువులను టార్గెట్ చేసి చంపారన్నారు. కల్మా చదవమన్నారని, రాదని చెప్పిన వారిని మోకాళ్లపై కూర్చోబెట్టి బుల్లెట్లు దింపారని బాధితులు చెబుతుంటే బాధాకరంగా అనిపించిదని ఆయన తెలిపారు. అమానుషంగా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ బాధను తను చెప్పుకున్నప్పుడు నోటివెంట మాటలు రాలేదని ఆయన అన్నారు. ఇది అందరి బాధ్యత అని, ఇది పూర్తి ఖండిచాల్సిన విషయమన్నారు. పార్టీలకు అతీతంగా ఈ మారణ హోమాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు.

# తప్పిపోయిన మహిళను నిమిషాల వ్యవధిలో కనిపెట్టిన ఆత్మకూరు పోలీసులు.

**-ఇన్స్పెక్టర్ స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలిపిన సావిత్రమ్మ కుటుంబ సభ్యులు.**



**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు క్రైమ్ ఏప్రిల్ 25:** నంద్యాల జిల్లా ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాము పట్టణంలో పెట్రోలింగ్ చేయుచుండగా పాములపాడు గ్రామానికి చెందిన సావిత్రమ్మ అనే మహిళ తమ కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లికొడుకు బట్టలు కొనుక్కోవడానికి ఆత్మకూర్ టౌన్ కు రావడం జరిగింది. అయితే వారు బట్టలు కొనుచుండగా ఒక షాపు నుండి మరొక షాపుకు వెళు ్ళ క్రమంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 20 సంవత్సరాల సుమిత్ర అను మహిళ (సావిత్రమ్మ కోడలు) తప్పిపోయిందని ఆత్మకూరు ఇన్స్పెక్టర్ గారికి మౌఖికంగా ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే ఆత్మకూరు ఇన్స్పెక్టర్ స్పందించి ఇద్దరు కానిస్టేబుల్ పిసి 3568 రవికుమార్, పిసి 22195 శ్రీనివాసులు సహాయంతో వారు షాపింగ్ చేసిన ప్రాంతాలలో తనిఖీలు చెయ్యగా పోలీస్ వారు సుమిత్రను కనుక్కొని సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు ఇన్స్పెక్టర్ గారు ఫిర్యాదు తీసుకున్న వెంటనే స్పందించిన తీరుకు మరియు తప్పిపోయిన మహిళలను(సుమిత్రను) తమ కు అప్పగించినందుకు సావిత్రమ్మ కుటుంబ సభ్యులు ఆత్మకూరు పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోగొట్టుకున్న తాళిబొట్టు గొలుసు అప్పగింత.

**ఆంధ్ర ప్రగతి మహానంది, ఏప్రిల్ 25:**
మహానంది పుణ్యక్షేత్రానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన రాజేశ్వరి అనే భక్తురాలు స్వామి అమ్మవార్ల దైవదర్శనార్థమై వచ్చారు. శుక్రవారం కోనేరులో స్నానం ఆచరిస్తుండగా బంగారు తాళిబొట్టు గొలుసును పోగొట్టుకున్నారు. బయటికి వచ్చి గుర్తించగా బంగారు గొలుసు కనిపించకపోవడంతో, ఆలయ పర్యవేక్షకులు అంబటి



శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఆయన స్పందించి స్థానిక గిరిజన యువకులతో వెతికించి, దొరికిన బంగారు తాళిబొట్టు గొలుసును బాధిత మహిళకి అందజేశారు. దీంతో వారు ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పహల్గాం హంతకులను గుర్తించి కాల్చి చంపాలి.

**-పాకిస్తాన్ దుశ్చర్యను ప్రతి భారతీయుడు ఖండించాలి.**

**-కులం, మతం పేరు చెప్పి చంపడం నీచాతి నీచం.**

**-ఉగ్ర దాడిపై తీవ్రంగా స్పందించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 25:**
కశ్మీర్ లోని పహల్గాం లో దారుణ మారణకాండ సృష్టించిన ఉగ్రదాడిపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రంగా స్పందించారు. పహల్గాం లో అమాయకుల ప్రాణాల ను బలిగొన్న ఉగ్రవాదులను గుర్తించి కాల్చి




పారేయాలని అన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. దేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు పహల్గాం లో జరిగిన దుశ్చర్యను ఖండించాలని, దారుణాతి దారుణంగా అరాచకం సృష్టించిన ఉగ్రవాదులకు నిలయమైన పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో చల్లని ప్రాంతమైన కశ్మీర్లో సంతోషంగా, సుఖంగా, కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపేందుకు వెళ్లిన వారిని టార్గెట్ చేసి చంపడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి , కొత్తగా పెళ్లి చేసుకున్న వారి ని కూడా చంపడం నీచాతి నీచమని అన్నారు.మతం పేరు చెప్పి, కులం పేరు చెప్పి చంపడం భారతదేశంలో ఎప్పుడూ అలాంటి సంస్కృతి లేదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. నేరస్తులకు మతం ఉండదని, ఏ మతానికి చెందిన వారైనా, ఏ సొసైటీ కి చెందిన వారైనా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడితే తీవ్రంగా స్పందించి ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 25:** ఏప్రిల్ 25 రేడియో కనుగోన్న శాస్త్రవేత్త గుగ్లిఎల్మో మార్కోనీ జయంతి సందర్భంగాడోన్ పట్టణం సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో రేడియో కనుగొన్న శాస్త్రవేత్త గుగ్లిఎల్మో జియోవన్ని మారియా మార్కోనీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

# విజయవాడ జైల్లో పక్కపక్కనే విఐపిలు

ఏప్రిల్, 25:ఆంధ్ర ప్రగతి:

విజయవాడ సెంట్రల్ జైలు ఇటీవల అనూహ్యంగా పలువురు ప్రముఖులకు ఆశ్రయం కల్పిస్తోంది. తాజాగా, ఆంధ్రప్రదేశ్ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పి.ఎస్.ఆర్. ఆంజనేయులు , మాజీ వైసీపీ ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డిల రాకతో, ఇప్పటికే అక్కడ ఉన్న మాజీ గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కలిపి మొత్తం ముగ్గురు ప్రముఖులకు జైలు ఆశ్రయం కల్పిస్తోంది. వేర్వేరు కేసుల్లో అరెస్ట్ అయిన ఈ ముగ్గురు ఉన్నత స్థాయి వ్యక్తులు ఒకే చోట కలుసుకోవడం జైలు వర్గాల్లో చర్చనీయాంశమైంది. జైలు వర్గాల సమాచారం ప్రకారం, వీరి హోదా సున్నితత్వం , భద్రతా కారణాల దృష్ట్యా ముగ్గురికీ పక్కపక్కనే ఉన్న బ్యారక్‌లలో ప్రత్యేక సింగిల్ సెల్స్‌ను కేటాయించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో రిమాండ్ పొడిగింపుతో వల్లభనేని వంశీ గత కొంతకాలంగా జైలులో ఉన్నారు. ముంబై నటి కదంబరి జెత్వాని కేసులో అరెస్టయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పి.ఎస్.ఆర్. ఆంజనేయులు బుధవారం జైలుకు చేరుకున్నారు. ఆయనకు రిమాండ్ ఖైదీ నెంబర్ 7814 కేటాయించారు. మద్యం కేసుతో సంబంధం ఉన్న ఆరోపణలపై అరెస్టయిన రాజ్ కసిరెడ్డి కూడా అదే రోజు జైలుకు వచ్చారు. ఆయన ఖైదీ నెంబర్ 7813. కసిరెడ్డిని మొదటి బ్యారక్‌లోని సెల్ నెంబర్ 1లో ఉంచగా, పి.ఎస్.ఆర్.ను రెండో బ్యారక్‌లోని ఒక సెల్‌లో ఉంచారు.



ఇతర ఖైదీలతో వారి సంబంధాలను తగ్గించడానికి వీరిద్దరినీ కొంత ఐసోలేషన్‌లో ఉంచారు. వల్లభనేని వంశీ కూడా పి.ఎస్.ఆర్. ఉన్న రెండో బ్యారక్‌లోనే వేరే సెల్‌లో ఉన్నారు. నివేదికల ప్రకారం, పి.ఎస్.ఆర్. ఆంజనేయులు ఎటువంటి ప్రత్యేక సదుపాయాలను కోరలేదని, తనను ఇతర ఖైదీల మాదిరిగానే చూడాలని విజ్ఞప్తి చేశారని తెలిసింది. అయితే, రాజ్ కసిరెడ్డి తన వెన్నునొప్పి సమస్య గురించి జైలు అధికారులకు తెలియజేసినట్లు సమాచారం. పి.ఎస్.ఆర్. జైలుకు వచ్చినప్పుడు పూజా సామాగ్రిని తెచ్చుకున్నారు. వీటిని మొదట్లో అధికారులు అనుమతించలేదు. అయితే, తన మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని పి.ఎస్.ఆర్. అభ్యర్థించారు. ఈ విషయం డీఐజీ దృష్టికి వెళ్లగా, ఉన్నతాధికారుల నుంచి అనుమతి కోరి, చివరకు పూజా సామాగ్రికి అనుమతి మంజూరు చేశారు. ఈ పరిస్థితిలో మరో ఆసక్తికరమైన అంశం వారి గత సంబంధాలు. ముఖ్యంగా పి.ఎస్.ఆర్. ఆంజనేయులు , వల్లభనేని వంశీల మధ్య గతంలో తీవ్ర వైరం ఉండేదని జైలు అధికారులు గుర్తించినట్లు వర్గాలు తెలిపాయి. అప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండగా పి.ఎస్.ఆర్. విజయవాడ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్న సమయంలో వంశీ టీడీపీలో ఉండేవారు. ఆ కాలంలో వారిద్దరి మధ్య అనేక ఘర్షణలు, తీవ్రమైన ఆరోపణలు జరిగాయి. వంశీ అప్పట్లో పి.ఎస్.ఆర్. వల్ల తనకు ప్రాణహాని ఉందని కూడా పేర్కొన్నారు. ఆ తర్వాత పి.ఎస్.ఆర్. హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. తెలుగు వ్యక్తికి జైలు శిక్ష, భారీ జరిమానా! యాదృచ్ఛికంగా బుధవారం వల్లభనేని వంశీ (టీడీపీ కార్యాలయంపై దాడి కేసు రిమాండ్ పొడిగింపు కోసం.. పి.ఎస్.ఆర్. ఇద్దరూ తమతమ కేసులకు సంబంధించి ఒకే కోర్టులో హాజరయ్యారు. కోర్టు విచారణల అనంతరం, ఇద్దరినీ తిరిగి అదే విజయవాడ సెంట్రల్ జైలుకు పంపించారు. వారి గతం ఎంత ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు మాజీ ప్రత్యర్థులు, వారితో పాటు రాజ్ కసిరెడ్డి, విజయవాడ సెంట్రల్ జైలులో పక్కపక్కనే సెల్స్‌లో ఉంటూ, అరుదైన "విఐపి పొరుగువారి" హోదాను పంచుకుంటున్నారు.




# అమెరికా కౌలు రైతుల దీనగాథలు

భారత దేశంలోను, అమెరికాలోను కౌలు రైతుల చట్టాలు, సమస్యలు, భూకామందుల దోపిడీ దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. అమెరికాలోని వ్యవసాయ కుటుంబాల మొత్తం జనాభా 2 శాతం మాత్రం ఉంటే, భారత దేశంలో 68% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న వ్యవసాయ వ్యత్యాసం ఇదే. ఉద్యమాలు లేదా వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యల ఫలితంగా పాలక ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కౌలుదారీ చట్టాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు కౌలుదారీ చట్టాలు చేశాయి. 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956లో చేసిన ఆంధ్రా కౌలుదారీ చట్టం, 2011లో అధీకృత కౌలుదారీ చట్టం, 2019లో వైసిపి ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదార్ల రక్షణ చట్టం మొదలైనవి రైతాంగ ఉద్యమాల ఫలితంగా వచ్చినవే. ఈ అన్ని చట్టాలలోనూ కౌలు ఒప్పందం ఉండాలని, సంస్థాగత రుణాలు, పంట నష్టపరిహారాలు పొందటానికి భూయజమాని అనుమతి ఉండాలని పేర్కొన్నాయి. ఆ విధంగా కౌలుదారీ చట్టాలు అలంకారప్రాయంగా మారాయి. అమెరికాలోనూ కౌలు చట్టాలు ఈ విధంగానే ఉన్నాయి. అమెరికా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 2017లో 90 కోట్ల ఎకరాల సాగు భూమి ఉంటే, 2024 నాటికి 87 కోట్ల, 60 లక్షలకు తగ్గిందని, తగ్గుదల 3 శాతమని ఎకనమిక్స్ రీసెర్చ్ సర్వీసు ద్వారా తెలియచేయబడింది. 2017 వ్యవసాయ కమతాలు 20 లక్షల 40 వేలు ఉండగా, 2022 నాటికి 20 లక్షల 3 వేలకు తగ్గాయి. 2000 సంవత్సరంలో అమెరికాలో సగటు కమతం భూమి 442 ఎకరాలు కాగా, 2022 నాటికి 441 ఎకరాలకు పెరిగింది. అమెరికాలో 50 ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగిన చిన్నకమతాలు 6 లక్షల, 71 వేలు ఉన్నాయి. ఈ కమతాలు సంఖ్య తగ్గటం, మధ్యస్థ భూకమతాలు కూడా తగ్గటం వలన 2 వేల ఎకరాల కన్నా ఎక్కువ భూ విస్తీర్ణం కలిగిన కమతాలు పెరిగి సగటు కమతం భూ విస్తీర్ణం పెరిగింది. సంవత్సరానికి 3 లక్షల 50 వేల డాలర్ల కన్నా తక్కువ ఆదాయం వచ్చిన కమతాలను చిన్న కమతాలు అంటారు. ఇవి మొత్తం కమతాల్లో 86% గా (10 లక్షల 72 వేలు) ఉన్నాయి. సంవత్సరానికి 10 లక్షల డాలర్ల కన్నా ఎక్కువ ఆదాయం పొందే వాటిని పెద్ద కమతాలు అంటారు. మొత్తం కమతాల్లో ఇవి 4%గా ఉన్నాయి. వీటి మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో 48 శాతంగా ఉంది. అమెరికాలో వ్యవసాయ భూమి ఎక్కువ భాగం (సుమారు 60 లేక 70%) వ్యక్తిగత లేదా కుటుంబ కమతాలుగా ఉంది. 2014 లో ఒక సర్వే ప్రకారం 96% కమతాలు కుటుంబ యాజమాన్యంలో ఉన్నాయి. ఇవి 52 కోట్ల, 80 లక్షల ఎకరాలు కలిగి ఉన్నాయి.ల అమెరికాలో కౌలు సేద్యం కీలక పాత్ర పోషిస్తున్నది. మొత్తం రైతుల్లో 28% అంటే 5 లక్షల, 70 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. సేద్యంలో, ఉత్పత్తిలో కౌలు రైతులు ముఖ్య భూమిక వహిస్తున్నారు. మొత్తం వ్యవసాయ భూమిలో 40 శాతం (35 కోట్ల, 30 లక్షల ఎకరాలు) కౌలు రైతులు సేద్యం చేస్తున్నారు. ఇందులో 80 శాతం ఎటువంటి వ్యవసాయం చేయని భూకామందుల భూములే ఉన్నాయి. భారత దేశంలో లాగానే అమెరికాలో కూడా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పంట రుణాలు కౌలు రైతులకు అందటం లేదు. కౌలు ఒప్పందం కూడా సంవత్సరం లేదా అంతకన్నా తక్కువగా ఉంది. చాలా కౌలు ఒప్పందాలు ముఖ్యంగా చిన్న రైతులు చేసుకునే ఒప్పందాలు భారత దేశంలో లాగానే నోటి మాటపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల చట్టపరమైన కౌలు గుర్తింపు ఉండదు. అమెరికా వ్యవసాయ శాఖ కార్యక్రమాల్లో (సబ్సిడీలు, రుణాలు) దరఖాస్తు చేసుకునేందుకు కౌలు రైతులు ఫార్మర్ ఆపరేటింగ్ ప్లాన్ సమర్పించాలి. ఇందుకు కౌలు ఒప్పందం లేదా భూమి యజమాని నుండి లిఖితపూర్వక అనుమతి అవసరం. ఫలితంగా చాలా మంది కౌలురైతులు సబ్సిడీలు, రుణాలు పొందలేకపోతున్నారు. 2022లో అమెరికా ప్రభుత్వం రైతులకు 15.6 బిలియన్ డాలర్ల సబ్సిడీలను ప్రకటించింది. 1995 నుండి 2021 వరకు 478 బిలియన్ డాలర్ల సబ్సిడీలు పంపిణీ చేయబడ్డాయి. ఇడబ్లుజి (ఎన్విరాన్‌మెంట్ వర్కింగ్ (గ్రూపు) నివేదిక ప్రకారం అందులో పైస్థాయిలో ఉన్న (పెద్ద, ధనిక కమతాలు) భూ యజమానులే 79% (సుమారు 377 బిలియన్ డాలర్లు) సబ్సిడీల రూపంలో పొందారు. అతి చిన్న కమతాలు కలిగిన 80% రైతులు కేవలం 9% సబ్సిడీలు మాత్రమే అందాయి. కౌలు రైతులు సబ్సిడీలకు అర్హులైనా చాలా సందర్భాల్లో భూయజమానులే వాటిని పొందారు. సబ్సిడీలు పొందటానికి రైతు సంవత్సర ఆదాయం 9 లక్షల డాలర్ల కన్నా తక్కువ ఉండాలి. ఈ నిబంధన ప్రకారం చిన్న రైతులకే ఎక్కువగా సబ్సిడీలు అందాలి. లిఖితపూర్వక కౌలు ఒప్పందం లేకపోవటం, భూయజమాని అనుమతి పత్రం లేకపోవటంతో కౌలు రైతులు సబ్సిడీలకు దూరంగా ఉన్నారు. అమెరికాలో నేడు కౌలు రైతులు సంక్షోభంలో ఉన్నారు. కౌలు రైతులకు సొంత భూమి లేకపోవటం, భూమిని అధిక రేటుకు కౌలుకు తీసుకోవటం, పంట ఖర్చులు పెరగటం, పండించిన పంటలకు తగిన ధరలు లభించకపోవటం, వాతావరణ మార్పులు కౌలు సేద్యం పై ప్రతికూల ప్రభావం చూపటం, సబ్సిడీలు, రుణాలు అందకపోవటం, దేశంలో ఆర్థిక మాంద్యం ఎర్పడినప్పుడు కౌలు రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపటం కౌలు సేద్య సంక్షోభానికి కారణంగా ఉంది. ఫలితంగా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. అమెరికాలోని సెంట్రల్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రీవెన్షన్ (సిడిసి) ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం వ్యవసాయం, అటవీ, మత్స్యరంగాల్లో పని చేసే వారిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్ష మందిలో 36 గా ఉంది. ఇది సాధారణ జనాభా మరణాల రేటు (లక్షకు 14.4) కన్నా చాలా ఎక్కువగా ఉంది. 2020లో యూనివర్శిటీ ఆఫ్ ఐవోవా అధ్యయనం ప్రకారం రైతులలో వ్యవసాయ సంబంధిత వృత్తుల్లో ఉన్న వారిలో ఆత్మహత్యల రేటు ప్రతి లక్షకు 43.7గా ఉంది. కౌలు సేద్యపు సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, కౌలురైతుల ఆందోళన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాన్ని తయారు చేస్తున్నది. ఈ చట్టం ద్వారా కౌలు రైతులు, భూకామందులతో చేసుకునే ఒప్పందాల్లో సబ్సిడీలు, బీమా ప్రయోజనాలు పొందే హక్కును చేకూర్చేలా చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ చేసే సహాయాన్ని యజమానులు అడ్డుకోకుండా చేస్తుందని, నేరుగా కౌలురైతులు సహాయం పొందే అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇది ఎంతవరకు అమలు జరుగుతుంది అన్నదాని కోసం అమెరికా కౌలురైతులు ఎదురు చూడాల్సిందే. ఎందుకంటే అమెరికా ప్రభుత్వం పెద్ద భూఎస్టేట్ దారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడేది కావటమే. అందుకు భిన్నంగా వ్యవసాయ చట్టం ఉండదు. భూమిలేని కౌలురైతులకు అవసరం మేరకు భూపంపిణీ చేయాలి. సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, రుణాలు కౌలు రైతులకే ఎక్కువ అందాలి. పంటలకు తగిన ధరలు లభించాలి. లిఖితపూర్వక కౌలు ఒప్పందం జరగాలి. పెద్ద భూక్షేత్రాలపై భూపరిమితి విధించి మిగులు భూములు భూమిలేని కౌలురైతులకు పంపిణీ చేయాలి. ఇవి అమలు జరిగితేనే అమెరికాలో కౌలు రైతుల సమస్యలు పరిష్కరించబడతాయి. కౌలు సేద్యపు సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, కౌలురైతుల ఆందోళన నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం కొత్త వ్యవసాయ చట్టాన్ని తయారు చేస్తున్నది. ఈ చట్టం ద్వారా కౌలు రైతులు, భూకామందులతో చేసుకునే ఒప్పందాల్లో సబ్సిడీ లు, బీమా ప్రయోజనాలు పొందే హక్కును చేకూ ర్చేలా చేసే మార్గదర్శకాలు, ప్రభుత్వ చేసే సహా యాన్ని యజమానులు అడ్డుకోకుండా చేస్తుందని, నేరుగా కౌలురైతులు సహాయం పొందే అవకాశం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబు తున్నారు. ఇది ఎంతవరకు అమలు జరుగుతుంది అన్నదాని కోసం అమెరికా కౌలురైతులు ఎదురు చూడాల్సిందే. ఎందుకంటే అమెరికా ప్రభుత్వం పెద్ద భూఎస్టేట్ దారుల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడేది కావటమే.

# అసమాన శిల్పి గణపతి స్థపతి



ఆధునిక కాలంలో పలు దేవాలయాలు, అపురూప నిర్మాణాలు చూసినపుడు శిల్ప కళకు ప్రతిరూపం అయిన గణపతి స్థపతి వెంటనే స్ఫురణకు రాక మానరు. ఉలి చప్పుళ్ల మధ్య ప్రపంచంలో కళ్లు తెరిచి, ఉలి చప్పుళ్లకే జీవితాన్ని అంకితం చేసి, ఉలి చప్పుళ్ల మధ్యే కళ్లుమూసిన వందలాది దేవుళ్లకు వేలాది ఆలయాలను నిర్మించిన, శిల్పీకరించిన గణపతి స్థపతి అసమాన శిల్పి. దేశం గర్వించదగ్గ శిల్పకళా నిపుణులు. హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై బుద్ధ విగ్రహం, హైదరాబాద్‌లో బిర్లా మందిర్, చోళ, విజయనగర శిల్పకళారీతుల కలయికతో మహానంది ఆలయ గోపురాలు, పిట్స్‌బర్గ్‌లోని బాలాజీ దేవాలయం, కంచి సమీప 100 స్తంభాలతో నిర్మించిన మణి మంటపం, బద్రీనాథ్ దేవాలయ మహామండపం, తిరుమలలో వసంతరాయ మంటపం, ఇలా ఒక్కొక్క నిర్మాణంలో గణపతి స్థపతి శిల్పకళా చాతుర్యానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. గణపతి స్థపతి (26 ఏప్రిల్ 1931 - 7 ఏప్రిల్ 2017) ప్రముఖ స్థపతి, వాస్తు శిల్పి. పూర్తిపేరు సత్తయ్య ముత్తయ్య గణపతి. శ్రీశైలం దేవస్థాన పునరుద్ధరణ, భద్రాచలం రామాలయ మహామండప గోపురాల నిర్మాణంతో గణపతి స్థపతి పేరు తెర మీదకు వచ్చింది. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చేత బంగారు గొలుసు, 60 తులాల డాలర్‌ను బహూకరించప బడి, సత్కరింప బడిన గొప్పతనం ఆయనది. తిరుమలలో వసంతరాయ మంటపాన్ని పునర్నిర్మించి, ఆస్థాన స్థపతి పదవిని దక్కించుకొన్న ప్రతిభ ఆయనది. నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కోరిక మేరకు హైదరాబాద్‌లో హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ఎత్తు, 350 టన్నుల బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేసిన ఘనత ఆయనది. 1931, ఏప్రిల్ 26న ముత్తు స్థపతి, గౌరీ అమ్మన్ లకు సంతానంగా జన్మించిన గణపతి, ఆరేళ్ల చిరుత ప్రాయంలోనే ఉలిని చేతబట్టి అలవోకగా చెక్కడం అభ్యాసం చేశారు. సాంప్రదాయ ఆలయ, వాస్తు, శిల్ప శాస్త్రాలను, కుటుంబ పెద్దల దగ్గర 17 సంవత్సరాల పాటు శిక్షణ పొందారు. శిల్పాలు చెక్కడం లోనూ, ఆలయాలను నిర్మించటం లోనూ కొత్త ఒరవడిని సృష్టించి, ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తున్న గణపతి తమిళనాడు వదిలి, తెలుగునాట కాలు మోపారు. శ్రీశైలం దేవస్థాన పునరుద్ధరణ, భద్రాచలం రామాలయ మహామండప గోపురాల నిర్మాణంతో పేరు తెచ్చుకొన్న గణపతి స్థపతి నైపుణ్యం గురించి, విన్న నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ, బద్రీనాథ్ దేవాలయ మహామండప పని అప్పగించారు. మండప భాగాలను హైదరాబాద్‌లో తీర్చిదిద్ది, బద్రీనాథ్‌కు తరలించి నిర్మించిన తీరుకు అచ్చెరువొందిన ఆమె, ఒక బంగారు గొలుసు, 60 తులాల డాలర్‌ను బహూకరించి సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానాల పిలుపునందుకొని, తిరుమలలో వసంతరాయ మంటపాన్ని పునర్నిర్మించి, ఆస్థాన స్థపతి పదవిని దక్కించుకొన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖలో స్థపతిగా చేరిన గణపతి స్థపతి, ఉమ్మడి రాష్ట్రంలో వందల, వేల ఆలయాలను నిర్మించి, ప్రధాన స్థపతిగా ఎదిగారు. తరతరాల ప్రాచీన వాస్తుశిల్ప సంప్రదాయం, నిరంతరం కొనసాగాలన్న తపనతో, తన ఆధ్వర్యంలో దేవాదాయ శాఖలో ఒక శిల్ప కళాశాలను స్థాపించి, కొన్ని వందల మంది శిల్పుల్ని తయారుచేసి, కొరతను తీర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా, శిథిలాలయాలను పదిలం చేస్తూ, లేనిచోట కొత్త వాటిని కడుతూ తలమునకలై ఉన్న గణపతి స్థపతికి శ్రీశైలం జలాశయ నీటి ముంపు దేవాలయాల తరలింపు ఒక సవాలుగా మారింది. కర్నూలు, మహబూబ్ నగర్ జిల్లాల్లోని 102 గ్రామాల్లో ముంపునకు గురైన దాదాపు 108 దేవాలయాలను ఊడదీసి ఎగువన1978%-%89 మధ్య చారిత్రక కార్యక్రమం చేపట్టి, పునర్నిర్మించిన ఘనతను దక్కించుకొన్నారు. వాస్తు, శిల్ప విద్యను అందుబాటు లోకి తేవడానికి పూనుకుని, తమిళ, సంస్కృత భాషల్లోనున్న వాస్తు, శిల్ప, ఆగమ శాస్త్రాలను తెలుగులోకి అనువదించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పెదపాటి నాగేశ్వరరావు సహకారంతో రూపధ్యాన రత్నావళి, కాశ్యప శిల్ప శాస్త్రాలను వెలువరించారు. నిరంతర అధ్యయనంతో పాటు, పరిశోధనలపై దృష్టి సారించిన గణపతి స్థపతి, తెలుగు విశ్వవిద్యాలయం, సచివాలయం భవనాల్లో ఆధునికతకు, సాంప్రదాయ వాస్తును జోడించి, కొత్త ఒరవడిని సృష్టించారు. ఒకసారి అమెరికా వెళ్లిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు, న్యూయార్క్‌లో గణపతి స్థపతి తారస పడిన సందర్భంలో, లిబర్టీ స్టాట్యూ లాంటి పెద్ద విగ్రహాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పే ప్రయత్నం చేయాలి అన్న ఎన్టీఆర్ కోరికను సాకారం చేసి, హుస్సేన్ సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ఎత్తు, 350 టన్నుల బుద్ధుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆ విగ్రహం కోసం యాదగిరి గుట్టకు సమీపంలోని రాయగిరి నుంచి 100 అడుగుల రాయిని, 100 చక్రాల వాహనంపై హైదరాబాద్‌కు తరలించి, గణపతి స్థపతి ప్రపంచ ఖ్యాతిని సంపాదించారు. హైదరాబాద్‌లో బిర్లా మందిర్ రూప శిల్పి ఆయనే. సింహాచలం, కాళేశ్వరం, వేములవాడ లాంటి అనేక ప్రాంతాల్లో పలు ఆలయాలకు కొత్త సొగసులు అద్దారు. శ్రీశైలం, మహానంది ఆలయ గోపురాలను చోళ, విజయనగర శిల్పకళారీతుల కలయికతో నిర్మింప చేశారు. విదేశాల్లో సైతం ఆలయాలను నిర్మించి, తెలుగు శిల్పుల కీర్తిని దశదిశలా విస్తరింప చేయటలో భాగంగా, పిట్స్‌బర్గ్‌లోని బాలాజీ దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం అమెరికా తిరుపతిగా ప్రసిద్ధి చెంది, రోజూ వేల మంది భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. గణపతి స్థపతి శిల్పకళా చాతుర్యాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం, 1990లో అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ ద్వారా గౌరవించింది. ఆయన ప్రతిభకు గుర్తింపుగా, శిల్పకళానిధి, కళైమామణి, శిల్పకళా రత్న వంటి బిరుదులెన్నో వరించాయి. వందలాది దేవుళ్లకు వేలాది ఆలయాలను నిర్మించిన గణపతి స్థపతి కంచి కామకోటి పీఠ పరంపరలోని 68వ పీఠాపతులైన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామికి పరమ భక్తులు. శంకరాచార్య ఆకాంక్ష మేరకు, కంచి సమీపంలో నున్న ఒరుక్కై గ్రామంలో తన అద్భుత శిల్పకల్పనా చాతుర్యంతో మలచిన 100 స్తంభాలతో నిర్మించిన మణి మంటప నిర్మాణం, తన చిరకాల వాంఛగా తరచూ పేర్కొనేవారు గణపతి స్థపతి. శంకరాచార్య ప్రమాచార్య శుభాశీస్సులతో అక్కడే శంకర శిల్పశాలను స్థాపించి, వాస్తు, శిల్ప, ఆగమ శాస్త్రాల్లో విద్యార్థులకు శిక్షణనిస్తూ గణపతి స్థపతి, ఏప్రిల్ 7న, ఈ పార్థివ దేహాన్ని వదిలి వెళ్లారు. ఆ మహాశిల్పి ఈ నేలను వదిలినా, ఆయన సృష్టించిన అపురూప, అపూర్వ శిల్పాలు, నిర్మించిన ఆలయాలు, ఆయన శిల్పకళా ప్రతిబింబాలై కళ్లముందు సజీవంగా కదలాడుతూనే ఉన్నాయి.

# అసమాన గణిత శాస్త్రజ్ఞుడు



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. గత సహస్రాబ్దిలో ప్రపంచానికి అత్యుత్తమ గణితశాస్త్ర సిద్ధాంతాలను, సూత్రాలను అందించిన అత్యుత్తమ అ'గణిత' మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణం. అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (డిసెంబర్ 22, 1887ుఏప్రిల్ 26, 1920) 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. ఆయనకు పది సంవత్సరాల వయసులోనే గణిత శాస్త్రంతో అనుబంధం ఏర్పడింది. పదమూడేళ్లకే ఎస్ఎల్ లోనీ త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాదు తను సొంతంగా సిద్ధాంతాలు కూడా ప్రారంభించారు. కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ గణితం మీదే శ్రద్ధ చూపి మిగిలిన సబ్జెక్టులపై దృష్టి పెట్టక పోవడంతో ఎఫ్.ఎ. పరీక్ష తప్పారు. ఆ తరువాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చేరారు. అక్కడ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై రామానుజన్ విశేష పరిశోధనలు చేశారు. 1729 సంఖ్యను రామానుజన్ సంఖ్యగా పిలుస్తారు. తీవ్రమైన అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్నప్పుడు కూడా హార్డీతో 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేశారు. రామానుజన్ అనారోగ్యంతో హాస్పిటల్లో వున్నపుడు, హార్డీ ఆయనను పలుకరించటానికి వెళ్లి మాటల మధ్యలో తాను వచ్చిన కారు నంబరు 1729, దాని ప్రత్యేకత ఏమైనా ఉన్నదా ? అని అడిగారు. అందుకు రామానుజన్ తడుము కోకుండా ఆ సంఖ్య ఎంతో చక్కని సంఖ్య అని, ఎందుకంటే రెండు విధాలుగా రెండు ఘనముల మొత్తముగా వ్రాయబడే సంఖ్యా సమితిలో అతి చిన్నసంఖ్య అని తెల్పారు. (1729 = 1గీ3 ం 12గీ3 = 9గీ3 ం 10గీ3 ). ఈ సంఘటన గణితంపై ఆయనుకున్న అవ్యాజమైన అనురాగానికి, అంకిత భావానికి నిదర్శనం. మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను అలవోకగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి, ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వారు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం.. 15ఏళ్ళకే రామానుజన్‌లోని తెలివితేటలను ప్రపంచానికి చాటడానికి దోహదం చేసిన గ్రంథం జార్జ్ స్కూచ్‌సిడ్జ్‌కార్ రాసిన 'సినాప్సిస్'. అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్దపెద్ద ప్రొఫెసర్‌లు సైతం అర్థం చేసుకోలేకపోయిన ఈ సిద్ధాంతాలను, సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవారు. 3,500 గణిత ఫలితాలను సమీకరించిన రికార్డును సొంతం చేసుకున్న మేధావి. 1903లో మద్రాసు విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్ వచ్చింది. లెక్కల వల్ల కొడుకుకి పిచ్చి పడుతుందేమోనని భయపడిన రామానుజం తండ్రి ఆయనకు పెళ్ళి చేశారు. సంసారం గడవటం కోసం 25 రూపాయల వేతనం మీద రామానుజన్ గుమాస్తాగా చేరారు. చిత్తు కాగితాలను కూడా బహు జాగ్రత్తగా వాడుకుంటూ గణితమే లోకంగా బతికేవారు. గణితంలో ఆయన ప్రదర్శిస్తున్న ప్రజ్ఞను చూచి ఏ డిగ్రీ లేకపోయినా మద్రాసు విశ్వ విద్యాలయం నెలకు 75 రూపాయల ఫెలోషిప్ మంజూరు చేసింది. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా.వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877-1947)కి పంపారు. ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. జీవిత చరమాంకంలో రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి. 33 ఏళ్ళకే ఆయన 1926, ఏప్రిల్ 26న మరణించారు. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగానూ, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండో భారతీయుడిగానూ ఆయన చరిత్రకెక్కారు. రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళనాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2014ను భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది. రామానుజన్ ఆ కాలంలో సుప్రసిద్ధులైన ఆయిలర్, గౌస్, జకోబి మొదలైన సహజ సిద్ధమైన గణిత మేధావులతో పోల్చదగిన వారు. రామానుజన్ లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన విదేశీ ప్రొఫెసర్ హార్డీ, అసలు తను గణిత శాస్త్రానికి చేసిన అత్యుత్తమ సేవ రామానుజాన్ని కనుగొనడమే అని వ్యాఖ్యానించడం విశేషం..

# రైజర్స్ రేసులోనే

**ఆదుకున్న ఇషాన్, కమిందు  చెన్నై ఆశలు గల్లంతే**

**హర్షల్‌కు నాలుగు వికెట్లు**

**1 చెపాక్‌లో తొలిసారి చెన్నైని ఓడించిన సన్‌రైజర్స్**





చెన్నై: ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఇరు జట్లదీ కచ్చితంగా గెలిచి తీరాల్సిన పరిస్థితి. ఈ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కాస్త తడబడినా కీలక విజయం అందుకుంది. ఇషాన్ కిషన్ (34 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 44), కమిందు మెండిస్ (22 బంతుల్లో 3 ఫోర్లతో 32 నాటౌట్) సమయోచిత బ్యాటింగ్‌తో 5 వికెట్ల తేడాతో గట్టెక్కించారు. అటు సొంత మైదానంలోనూ చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి చేతులెత్తేసింది. బౌలర్లు కాస్త ఆశలు రేపినా.. చివర్లో తడబాటుతో చెపాక్‌లో వరుసగా నాలుగో ఓటమిని చవిచూసింది. దీంతో ధోనీ సేన మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో గెలిచినా ప్లేఆఫ్స్ బెర్త్ కష్టమే. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. బ్రెవిస్ (25 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 42), ఆయుష్ మాత్రే (19 బంతుల్లో 6 ఫోర్లతో 30), దీపక్ హుడా (21 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్‌తో 22) రాణించారు. హర్షల్‌కు 4, కమిన్స్, ఉనాద్కట్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో సన్‌రైజర్స్ 18.4 ఓవర్లలో 5 వికెట్లకు 155 రన్స్ చేసి నెగ్గింది. హెడ్ (19), అనికేత్ (19), నితీశ్ (19 నాటౌట్) ఆకట్టుకున్నారు. నూర్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హర్షల్ నిలిచాడు.

ఆరంభంలో తడబడినా..: స్వల్ప ఛేదన.. పైగా మంచు ప్రభావం కూడా ఎక్కువే ఉండడంతో సన్‌రైజర్స్ సునాయాసంగా మ్యాచ్‌ను ముగిస్తుందని అంతా భావించారు. కానీ స్లో పిచ్‌పై సీఎస్‌కే బౌలర్లు పట్టు వదల్లేదు. పరుగులను కట్టడి చేయడంతో పాటు వరుస విరామాల్లో వికెట్లు తీశారు. అయితే ఇషాన్‌తో పాటు మిడిలార్డర్‌లో కమిందు, నితీశ్ రాణించడంతో ఊపిరిపీల్చుకుంది. అంతకుముందు ఇన్నింగ్స్ రెండో బంతికే ఓపెనర్ అభిషేక్‌ను పేసర్ ఖలీల్ డకౌట్ చేశాడు. ఇక మరో ఓపెనర్ హెడ్‌ను అన్షుల్ బౌల్డ్ చేయడంతో పవర్‌ప్లేలో జట్టు 37/2 స్కోరు మాత్రమే చేసింది. ఆ తర్వాత ప్రమాదకర క్లాసెన్ (7)ను జడ్డూ అవుట్ చేయడంతో రైజర్స్ షాక్‌కు గురైంది. ఈ దశలో ఇషాన్‌కు జత కలిసిన అనికేత్ కాసేపు పోరాడాడు. చక్కగా కుదురుకున్న ఈ జోడీని నూర్ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేర్చడంతో సీఎస్‌కే పోటీలోకి వచ్చినట్టయ్యింది. నాలుగో వికెట్‌కు వీరి మధ్య 36 పరుగులు జత చేరాయి. అయితే డెత్ ఓవర్లలో బౌలర్లు లయ తప్పడంతో రైజర్స్ పని సులువైంది. కమిందు, నితీశ్ ఇబ్బంది లేకుండా ఆడేస్తూ సులువుగా బౌండరీలు రాబట్టారు. దీంతో మరో 8 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

ఆదుకున్న బ్రెవిస్: టాస్ కోల్పోయి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు బ్యాటింగ్ ఎప్పటిలాగే పేలవంగా సాగింది. వీరి ఇన్నింగ్స్‌లో మొదట ఓపెనర్ ఆయుష్ మాత్రే.. మధ్య ఓవర్లలో బ్రెవిస్ జోరు తప్ప చెప్పుకోవడానికేమీ లేదు. ఇక సీనియర్ ఆటగాళ్లు జడేజా (21), దూబే (12), ధోనీ (6) కీలక సమయాల్లో వెనుదిరగడంతో ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ రషీద్ (0)ను పేసర్ షమి అవుట్ చేయగా, సామ్ కర్రాన్ (9) వన్‌డౌన్‌లో బరిలోకి దిగాడు. మాత్రే జోరుతో పవర్‌ప్లేలో 50 పరుగులు సాధించింది. అయితే అప్పటికే వరుస ఓవర్లలో కర్రాన్, మాత్రే పెవిలియన్‌కు చేరారు. ఇక జడ్డూ పదో ఓవర్‌లో కమిందుకు చిక్కాడు. 74/4తో ఇబ్బందుల్లో పడిన జట్టును బ్రెవిస్ ఆదుకున్నాడు. మరో ఎండ్‌లో దూబే ఉన్నా రైజర్స్ బౌలర్లు కట్టడి చేశారు. కానీ సీఎస్‌కే తరఫున తొలి మ్యాచ్ ఆడిన బ్రెవిస్ మాత్రం తన సహజశైలిలో చెలరేగాడు. దీనికితోడు 12వ ఓవర్‌లో మూడు సిక్సర్లతో 20 పరుగులందించాడు. ఆ వెంటనే హర్షల్ ఓవర్‌లోనూ భారీ సిక్స్ బాదినా కమిందు కళ్లు చెదిరే క్యాచ్‌తో వెనుదిరగాల్సి వచ్చింది. ఆ తర్వాత భారీ షాట్‌కు వెళ్లి దూబే.. కాసేపటికే ధోనీ (6) పెవిలియన్‌కు చేరి ఫ్యాన్స్‌ను నిరాశపరిచారు. టెయిలెండర్లను హర్షల్ కుదురుకోనీయలేదు. చివర్లో దీపక్ హుడా కాసిన్ని పరుగులు జత చేయడంతో స్కోరు 150కి చేరగలిగింది



# అరుదైన ఘనత ముంగిట ధోనీ..

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఐపీఎల్లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించబోతున్న ధోనీ.. టీ20 కెరీర్ లో అరుదైన మైలురాయిని చేరుకోనున్నాడు. భారత్ తరపున 400 టీ20 మ్యాచ్ లు ఆడిన నాలుగో క్రికెటర్ గా ధోనీ నిలవనున్నాడు. అందరికంటే అధికంగా, రోహిత్ శర్మ (456), దినేశ్ కార్తీక్ (407), విరాట్ కోహ్లీ (407) మాత్రమే ఇప్పటికి ఈ ఘనత సాధించారు. ఓవరాల్ గా 24వ ప్లేయర్ గా ఈ మైలురాయిని ధోనీ చేరుకోబోతున్నాడు. తన కెరీర్ లో టీమిండియా, సీఎస్కే, రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్, దేశవాళీ జార?ండ్ తరపున వివిధ టీ20 మ్యాచ్ లు ఆడాడు. ఇప్పటివరకు 399 మ్యాచ్ లు ఆడిన ధోనీ 38కిపైగా సగటుతో 7,566 పరుగులు చేశాడు. ఇందులో 28 అర్ధ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోరు 84 నాటౌట్ కావడం విశేషం. అలాగే వికెట్ కీపర్ గా 318 డిస్మిసల్స్ లో పాలు పంచుకోవడం విశేషం. టీమిండియా తరపున ధోనీ దిగ్గజ కెప్టెన్ గా గుర్తింపు పొందాడు. జట్టుకు మూడు ఐసీసీ టైటిల్స్ అందించాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ లను అందించి, ఈ ఘనత సాధించిన తొలి భారత కెప్టెన్ గా నిలిచాడు. ఇక టీ20 ఫార్మాట్లో 5 ఐపీఎల్ టైటిల్స్, రెండు చాంపియన్స్ లీగ్ టైటిళ్లను సాధించాడు. 2008 నుంచి 2023 వరకు సుదీర్ఘంగా సీఎస్కే ను నడిపించిన ధోనీ.. మళ్లీ ఈ సీజన్ లో తప్పనిసరి పరిస్థితుల్లో కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించాడు. దీంతో 43 ఏళ్ల వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ఐపీఎల్ రికార్డు నమోదు చేశాడు.  ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టీ20లు ఆడిన ప్లేయర్ గా వెస్టిండీస్ గ్రేట్ కీరన్ పొలార్డ్ (695) పేరిట ప్రపంచ రికార్డు ఉంది. అతను ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు మెంటార్ గా సేవలందిస్తున్నాడు. ఆ తర్వాత స్థానంలో విండీస్ కే చెందిన డ్వేన్ బ్రావో (582), పాకిస్థాన్ ప్లేయర్ షోయబ్ మాలిక్ 9557) పేరు ఉంది. ఇక శుక్రవారం మ్యాచ్ అటు ఎస్ఆర్ హెచ్, ఇటు సీఎస్కేలకు కీలకమైనది కావడం విశేషం. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించినట్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక చేపాక్ లో ఈ మ్యాచ్ జరుగుతుండటం, ఇక్కడ సన్ రైజర్స్ ఎప్పుడూ గెలిచిన రికార్డు లేకపోవడంతో ఈ మ్యాచ్ లో విజయంపై సీఎస్కే ధీమాగా ఉంది.

# సచిన్ కొడుకు మరో క్రిస్ గేల్ అవుతాడు

**- యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్**

క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్ వారసుడు అర్జున్ తెందూల్కర్? ఇండియన్ జెర్సీలో ఆడితే చూడాలని చాలా మంది ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే దానికి ఇంకొంత సమయం పట్టేలా ఉంది. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్?రాజ్ సింగ్ అర్జున్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. అర్జున్ బ్యాటింగ్‌పై ఎక్కువ ఫోకస్ చేస్తూ, యువరాజ్ దగ్గర శిక్షణ పొందితే మరో క్రిస్ గేల్ అవుతాడని యోగరాజ్ చెప్పాడు. డొమెస్టిక్ క్రికెట్ ఆడేందుకు అర్జున్ గోవాకు వెళ్లే ముందు తన వద్ద శిక్షణ పొందాడని యోగరాజ్ వెల్లడించాడు. అర్జున్ తన దృష్టిని బౌలింగ్ నుంచి బ్యాటింగ్‌కు మార్చాలని సూచిస్తున్నాడు. 'నేను అర్జున్‌కు బౌలింగ్‌పై తక్కువ దృష్టి పెట్టి, బ్యాటింగ్‌పై ఎక్కువ ఫోకస్ చేయమని చెప్పాను. సచిన్‌కి చాలా సన్నిహితుడైన యువరాజ్ అర్జున్‌కి కేవలం మూడు నెలలు శిక్షణ ఇస్తే అతడు మరో క్రిస్ గేల్‌గా మారగలడని నాకు నమ్మకం ఉంది' అని యోగ్?రాజ్ తెలిపాడు.'కొన్నిసార్లు బౌలర్లు స్ట్రెస్ ఫ్రాక్చర్లు వంటి దీర్ఘకాలిక గాయాలతో ఇబ్బంది పడతారు. ఇది వారి బౌలింగ్ చేసే సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. అలాంటి సందర్భాల్లో బ్యాటింగ్ స్కిల్స్ మెరుగుపరచుకోవడం వల్ల ఆటగాడికి క్రికెట్‌లో రెండో అవకాశం లభిస్తుంది. ఇప్పుడు స్టార్ బ్యాటర్?గా కొనసాగుతున్న అభిషేక్ శర్మను పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ ఒకప్పుడు బౌలర్‌గా మాత్రమే చూసింది"కానీ యువరాజ్ అతని రికార్డులను చూసినప్పుడు అభిషేక్ ఆ సమయంలో అప్పటికే 24 సెంచరీలు చేశాడు. యువీ నాతో అభిషేక్‌ని చూడమని చెప్పాడు. కొంతమంది తమ సొంత కెరీర్‌పై దృష్టి పెట్టడం కంటే అసూయతో తప్పుడు సమాచారం ఇస్తారు. అభిషేక్ శర్మ విషయంలో అదే జరిగింది' అని యోగరాజ్ తెలిపాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో అర్జున్ ముంబయి ఇండియన్స్ (%వీ×%) స్క్వాడ్‌లో ఉన్నాడు. కానీ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అర్జున్‌ను మొదట 2021లో ముంబయి కొనుగోలు చేసింది. కానీ గాయం కారణంగా ఆ సీజన్‌కు దూరమయ్యాడు. చివరికి 2023లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఐదు ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. ఒక ఇన్నింగ్స్‌లో 9 బంతుల్లో 13 పరుగులు చేశాడు.



# విరాట్ అలా చేయకుండా ఉండాల్సింది

**- మాజీ క్రికెటర్ సురేశ్ రైనా**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ పలికినా, ప్రస్తుత ఐపీఎల్?లో సూపర్ ఫామ్?తో రెచ్చిపోతున్నాడు. రీసెంట్?గా చిన్నస్వామి వేదికగా రాజస్థాన్?తో మ్యాచ్?లోనూ అదిరే బ్యాటింగ్?తో అదరదగొట్టాడు. 42 బంతుల్లోనే 70 పరుగులతో రాణించి సత్తా చాటాడు. ఈ క్రమంలో విరాట్?పై మాజీ క్రికెటర్? సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. విరాట్ తొందరపడి టీ20లకు గుడ్? బై చెప్పాడని అన్నాడు. 2026 టీ20 వరల్డ్?కప్? వరకు అతడు ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'టీ20 క్రికెట్?కు విరాట్ తొందరగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు మంచి రిథమ్?లో ఉన్నాడు. ఈ ఫామ్ చూస్తుంటే 2026 టీ20 వరల్డ్?కప్? వరకు కొనసాగాల్సిందని అనిపిస్తుంది. రీసెంట్?గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ బాగా ఆడాడు. ఫిట్?నెస్ మెయింటెనెన్స్?? కూడా పీక్స్?లో ఉంది' అని స్పోర్ట్స్? ఛానెల్?తో మాట్లాడిన రైనా విరాట్?పై ప్రశంసలు కురిపించాడు. కాగా, 2024 టీ20 వరల్డ్?కప్? ఫైనల్ తర్వాత విరాట్ పొట్టి ఫార్మాట్? క్రికెట్?కు గుడ్? బై చెప్పాడు.కాగా, రాజస్థాన్?తో మ్యాచ్?లో విరాట్ అరుదైన రికార్డు సాధించాడు. చిన్నస్వామి మైదానంలో 3500 టీ20 పరుగులు పూర్తి చేసుకున్న ప్లేయర్?గా రికార్డు సృష్టించాడు. విరాట్? 105 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయి అందుకున్నాడు. ప్రపంచ క్రికెట్‌లో టీ20 ఫార్మాట్‌లో ఒకే వేదికపై 3500 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా విరాట్ ఘనత సాధించాడు. ఇప్పటివరకు బంగ్లాదేశ్ సీనియర్ ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ మిర్పూర్ మైదానంలో 3,373 పరుగులు చేశాడు. అతడు ఈ వేదికపై 136 ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుత ఐపీఎల్?లో విరాట్ పరుగుల వరద పారిస్తున్నాడు. 9 మ్యాచ్?ల్లో 65 సగటుతో 392 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉండడం విశేషం. తాజాగా రాజస్థాన్ రాయల్స్?పై సూపర్ ఇన్నింగ్స్?తో ఆరెంజ్ క్యాప్? రేస్?లో రెండో స్థానంలోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ 417 పరుగులతో టాప్?లో కొనసాగుతున్నాడు.

# 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్

ఐపీఎల్ 2025లో సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. దీంతో ప్లే ఆఫ్స్ రేసు తారాస్థాయికి చేరుకుంది. ఈ లీగ్‌లో కొన్నిసార్లు అత్యల్ప స్కోర్లు నమోదవుతుండగా, మరికొన్ని సార్లు ఫోర్లు, సిక్సర్లతో భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. దీంతో రికార్డ్ బ్రేకింగ్ చేధనలు కూడా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్ అవుతున్నాయి. ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు కూడా నమోదవుతున్నాయి.  ఒక ఓవర్‌లో 36 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించవచ్చని అందరికీ తెలిసిందే. కానీ, ఒకే ఓవర్‌లో 36 పరుగులకు రెట్టింపు కంటే ఎక్కువ వచ్చాయని మీకు తెలుసా? అవును, ఓ ఓవర్‌లో 77 పరుగులు వచ్చాయి. ఇందులో 8 ఫోర్లు, 6 సిక్సర్లు వచ్చాయి. ఇది ఓ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో నమోదవ్వడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో కేవలం 2 ఓవర్లలోనే 94 పరుగులు నమోదయ్యాయి. ఇది క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. ఈ మ్యాచ్ గురించి తెలియాలంటే, 1990 సంవత్సరంలోకి వెళ్లాల్సిందే. క్రైస్ట్‌చర్చ్‌లోని కాంటర్‌బరీ వర్సెస్ వెల్లింగ్టన్ మధ్య ఫస్ట్ క్లాస్ మ్యాచ్ జరిగింది. ఈ షెల్ ట్రోఫీ మ్యాచ్‌లో ఒక అద్భుతం జరిగింది. చివరి రోజున, కాంటర్బరీ గెలవడానికి 2 ఓవర్లలో 95 పరుగులు అవసరం. అంతా ఈ మ్యాచ్ గురించి ఆశ వదులుకున్నారు. కానీ, ఒక్క ఓవర్ మ్యాచ్ ఫలితాన్ని మార్చేసింది. వెల్లింగ్టన్ బౌలర్ బెర్ట్ వాన్స్ ఒక ఓవర్లో 22 బంతులు వేశాడు. ఇందులో 17 నో బాల్స్ ఉన్నాయి.

# వైభవ్ సూర్యవంశీ కి సెహ్వాగ్ కీలక సూచనలు

**- భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హెచ్చరిక**

భారత క్రికెట్‌లో భవిష్యత్తు తరం ముద్ర వేస్తున్న తరుణంలో, రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడు వైభవ్ సూర్యవంశీపై భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కొన్ని కీలక సూచనలు చేశారు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐపీఎల్‌కు పరిచయమైన వైభవ్, తొలి బంతికే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి సంచలనం సృష్టించాడు. ఆ తర్వాత అవేష్ ఖాన్ వేసిన మొదటి బంతికే మరో సిక్స్ కొట్టి తన ఆటతీరు మీద ప్రత్యేక శైలిని చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 34 పరుగులు చేసి ఆండ్రీ రస్సెల్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి లెజెండ్స్ సరసన 'ఫస్ట్ బాల్ సిక్స్' ఘనతను సాధించాడు. అయితే సెహ్వాగ్ మాత్రం ఈ శుభారంభాన్ని చూసి అతను మోజులో పడకుండా, భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హెచ్చరించాడు. సెహ్వాగ్ మాట్లాడుతూ, "ఒకటి లేదా రెండు మంచి ఇన్నింగ్స్‌లు ఆడిన వెంటనే చాలా మంది ఆటగాళ్లు తాము స్టార్ అయినట్టు భావిస్తారు. ఆ మోజులో పడి వారు స్థిరపడిపోవడం లేదు. బాగా ఆడినప్పుడు ప్రశంసలు వస్తాయి, కానీ బాగా ఆడకపోతే విమర్శలు వస్తాయి. ఇవన్నీ తెలిసీ, ఏ ఆటగాడైనా మతి తప్పకూడదు," అని అన్నారు. ఆయన సూచన మేరకు, వైభవ్ ఐపీఎల్‌లో 20 సంవత్సరాలు ఆడాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. విరాట్ కోహ్లీని ఉదాహరణగా చూపిస్తూ, "విరాట్ 19 ఏళ్ల వయసులో ఐపీఎల్ ఆడటం ప్రారంభించాడు. ఇప్పుడు అతను 18 సీజన్లు ఆడాడు. అదే తీరులో సూర్యవంశీ కూడా దృష్టిని నిలుపుకోవాలి. కానీ ఒక అరంగేట్ర ఇన్నింగ్స్‌తోనే సంతృప్తి చెందితే, అతన్ని వచ్చే ఏడాది మళ్లీ చూడకపోవచ్చు," అని సెహ్వాగ్ చక్కగా చెప్పారు. కేవలం ?30 లక్షల బేస్ ప్రైస్‌తో లిస్ట్ అయినప్పటికీ, రాజస్థాన్ రాయల్స్ అతనిని రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసి ఆశలు పెట్టుకుంది. దీంతో అతను ఐపీఎల్ చరిత్రలో కోటీశ్వరుడైన అతి పిన్న వయస్కుడిగా గుర్తింపు పొందాడు. అయితే, ఈ పేరు నిలబడాలంటే స్థిరమైన ప్రదర్శనలు అవసరం. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 12 బంతుల్లో 16 పరుగులు చేసిన వైభవ్, విజయం అందుకోలేకపోయాడు. 11 పరుగుల తేడాతో జట్టు ఓడిపోయినప్పటికీ, అతని ఆటతీరు గురించి చర్చ సాగుతుంది. ఇలాంటి యువ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు కొత్త ఆశలు నింపుతున్నప్పటికీ, సెహ్వాగ్ వంటి అనుభవజ్ఞుల సూచనలు వారి దారిలో వెలుగుతీగలాంటివి. అభిమానం, ఫేమ్‌ను తట్టుకోవడమే కాదు, దాన్ని నిలబెట్టుకునే లక్ష్యంతో ఆటగాళ్లు తమ ప్రయాణాన్ని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# రాజాసాహబ్ విడుదలపై తొలగని సందిగ్ధత

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.








# హిట్-3 పెద్దలకు మాత్రమే

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్దంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని.

దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కవ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు- నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది.

# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు



సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర కొందరితో బంధం బలంగా ఉంటుందని..దానికి నిర్వచనం ఇవ్వలేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

# సారంగపాణి జాతకం బాగుంది !

యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది.




# మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్

మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్ప' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

